


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 11 నవంబర్ 2025

పేజీలు - 08


శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని

## అనుమానాస్పద మృతి

విద్యార్థినిది ఆత్మహత్యా? హత్యా?

చంపేసి ఆత్మ హత్యగా చిత్రీకరిస్తున్నారని తల్లి దండ్రుల ఆవేదన

పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్



**చింతకొమ్మదిన్నె,మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామంలోని శ్రీ చైతన్య కె7 బ్రాంచ్‌లో 9వ తరగతి చదువుతున్న జస్వంతి అనే విద్యార్థిని సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందింది. ప్రతిరోజులానే ఉదయం లేచిన విద్యార్థిని, కాలకృత్యాలు ముగించుకుని ఉదయం 7.30 గంటలకు పాఠశాలకు బయలుదేరింది. అయితే స్కూలు బయలుదేరే సమయంలో ఆమె అకస్మాత్తుగా కళ్లుతిరిగి కిందపడిపోయినట్లు స్కూలు యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. తల్లిదండ్రులకు సమాచారం అందేలోపే విద్యార్థిని మరణించిందని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతి విషయాన్ని దాచిపెట్టేందుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పి కడపలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి ..మిగతా 2పేజీలో

# నో..వాటర్‌గ్రిడ్?

## డీపీఆర్ పంపినా ఊసెత్తని ప్రభుత్వం



- 1,378 గ్రామాలకు తాగునీరు అందించే బృహత్తర పథకం
- రూ.1500 కోట్లు కోరుతూ జిల్లా అధికారుల ప్రాథమిక ప్రతిపాదనలు
- పూర్తిస్థాయి డీపీఆర్‌కు ప్రభుత్వం ఆదేశం
- రూ.4500 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారల అంచనా
- ఆ తరువాత ప్రాజెక్టు ఊసెత్తని సర్కార్

కడప బ్యూరో - మేజర్ న్యూస్

అందుబాటులో ఉన్న జల వనరులను వినియోగించుకుని జిల్లాలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించింది. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. జల్‌జీవన్ పథకం కింద కొత్తగా 8 బృహత్తర తాగునీటి పథకాలకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 1,378 గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.1500 కోట్ల అవసరమవుతాయని మొదట ప్రాథమిక ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించారు. పూర్తిస్థాయి డీపీఆర్ కోరిన ప్రభుత్వం ఆ తరువాత దాని ఊసెత్తడం లేదు. అసలు ఈ బృహత్తర తాగునీటి పథకాన్ని ప్రభుత్వం చేపడుతుందా? లేదా అనేది క్లారిటీ లేదు. దీంతో జిల్లా అధికారుల్లో గందరగోళం నెలకొంది.

కడప జిల్లాలో ప్రతి ఏటా వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంటోంది. అనేక గ్రామాల్లో నీటి కష్టాలు మిగతా 2పేజీలో

బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్‌లో..

## రికార్డులు తనఖీ

మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠంలోని పోలీస్ స్టేషన్‌ను మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శనానికి



2లో

తెలుగు సాహితీ లోకానికి సూరీడు..

## సీపీ బ్రౌన్



6లో

శివనామస్మరణతో మార్మోగిన

## శైవ క్షేత్రాలు

మరిన్ని వార్తలు లోపలి పేజీలో



తెలుగు శాసనాల

## అభివృద్ధికి కృషి

సినీ నటుడు సుమన్

**ఎర్రగుంట్ల,మేజర్‌న్యూస్:** తొలి తెలుగు శాసనాల అభివృద్ధికి కృషి చేస్తానని సినీ నటుడు సుమన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కలమల్ల గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలోని శాసనాలను ఆయన సందర్శించారు.



2లో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం
11 నవంబర్ 2025

## పోషక విలువల కలిగిన ఆహారం తీసుకోండి ఆరోగ్యవంతులుగా జీవించండి

### కోటవీధి వైద్యాధికారి సౌమ్య



**బద్వేల్, రూరల్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులు కావాల నీ డాక్టర్ సౌమ్య అన్నారు. సోమవారం నాడు శీలం వారి పల్లి మరియు వల్లెల వారి పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు అంగన్వాడి సెంటర్ పరిశీలించడం జరిగింది. అక్కడ భోజనశాలలను బాత్రూమ్స్ లిటిల్ రూమ్స్ త్రాగునీరును పరిశీలించడమైనది అలాగే అంగన్వాడీ సెంటర్స్ మెనూ చెక్ చేసి గర్భవతులకు ఇచ్చే ఆహారము అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు భోజనశాలను పరిశీలించి వంట చేయువారికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లలకి వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలుపుతూ హ్యాండ్ వాష్ గురించి చెప్పడం జరిగింది. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని అన్నారు అదేవిధంగా ఏఎన్ఎంస్ ఫీల్డ్ లో ఏఎన్ఎమ్స్ ఆన్లైన్ సర్వేలను పరిశీలించి ప్రత్యేకంగా ఎన్సీడీ సర్వే పైన తొందరగా టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించడం అయినది. హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య మాట్లాడుతూ లార్వా ఫీవర్ సర్వే ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా డెంగు చికెనుగునియా ఫైలేరియా బోదకాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశీలించి క్లోరినేషన్ జరిగేటట్టు చూడడం తడి ప్రదేశాలలో అబిడ్స్ చల్లడం మురికి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నామన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సమృద్ధిగా ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి వేల రూపాయల ఖర్చు చేసుకోవద్దు అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హై స్కూల్ టీచర్స్ ఏఎన్ఎమ్స్ ఆశాలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు శాసనాల అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

అనంతర ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి తెలుగు శాసనం ప్రాంగణం అభివృద్ధి పరిచేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి వరకు కృషి చేస్తానని గ్రామస్తులు కూడా అందుకు సహకరించాలని అన్నారు. అందరి సహకారంతో తెలుగువారి సంపద అయిన తొలి తెలుగు శాసనముల గురించి ప్రపంచంలోని తెలుగు వారందరూ తెలుసుకునే విధంగా కృషి చేద్దామని తెలిపారు. ఈ తరం యువతకి తెలుగు భాష అమృతాన్ని అందించేలా ఒక మంచి సినిమాను కలమల్ల , ఎరుగుడుపాడు గ్రామాలలో సినిమా చిత్రీకరిస్తామని తెలిపారు. తెలుగు భాష అభిమానులు అందరూ సినీ హీరో సుమన్‌కి దుశాలవాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## అక్రమంగా రేషన్ తరలిస్తున్న వాహనం, బియ్యం స్వాధీనం అక్రమ రవాణాదారులు అరెస్ట్

### వన్ టౌన్ సిఐ తిమ్మారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అక్రమంగా రేషన్ తరలిస్తున్న వాహనం, బియ్యం స్వాధీనం అక్రమ రవాణాదారులు అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ సిఐ తిమ్మారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వన్ టౌన్ పోలీసు స్టేషనులో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారని తమకు రాబడిన సమాచారం మేరకు 20 బస్తాల బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కాగా ఈ సమయంలో వాహనాన్ని ఆపిన పోలీసుల నుండి వారు తప్పించుకొనే ప్రయత్నం చేశారని తెలిసిందని దీనిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వాహనం డ్రైవర్ జయన్న, ఓనర్ సుబ్బయ్య లను అదుపులోకి తీసుకున్నామని, సుబ్బయ్య కుమారుడు సుజన్ ను అదుపులోకి తీసుకోవాల్సి వుందని తెలిపారు.

# నో..వాటర్‌గ్రిడ్?

(మొదటి పేజీ తరువాయి)

తప్పడంలేదు. ట్యాంకర్ల ద్వారా, వ్యవసాయ బోర్ల నుంచినీటి సరఫరా చేయడంతోనే అధికారులు సమస్య నుంచి గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నారు. తాత్కాలిక ఉపశమనం తప్ప సమస్యపై పాలకులు పెద్దగా దృష్టి సారించిన సందర్భాలు లేవు. దీంతో సమస్య జట్టిలమవుతోందేతప్ప పరిష్కారం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నీటి వనరుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించి బృహత్తర తాగునీటి పథకాలకు రూపకల్పన చేస్తోంది. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా జల్‌జీవన్ పథకం కింద కడప జిల్లాలోని గండికోట, బ్రహ్మసాగర్, మైలవరం, పెన్నా నీటిని వినియోగించుకొని జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసి 8 బృహత్తర తాగునీటి పథకాలకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రూ.1500 కోట్ల నిధులు కోరుతూ ప్రభుత్వానికి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు ప్రాథమిక నివేదిక పంపారు. వీటి ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,378 గ్రామాలకు తాగునీటిని అందించవచ్చని అధికారులు భావిస్తున్నారు. దీనికోసం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, నదుల నుంచి 158 టీఎంసీల నీటిని తీసుకోవాలని నిర్ణయించారు. ఈపథకాలకు సంబంధించి మోటార్లు, పంపులు, పైపులైను పనులకు రూ.1,500 కోట్లు అవసరమని జిల్లా అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

అధికారుల నివేదికను పరిశీలిస్తే.. జిల్లాలో కీలకమైన గండికోట రిజర్వాయర్ కీలకం కానుంది. ఈ రిజర్వాయర్ నుంచి కడప, అన్నమయ్య జిల్లాల్లోని గ్రామాలకు తాగునీటిని అందించవచ్చని అధికారులు భావిస్తున్నారు. కడప జిల్లాలో గండికోట ద్వారా కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల్లో 88 నివాస ప్రాంతాలకు తాగునీరందించేందుకు అవకాశం ఉందని, రూ.130 కోట్లు అవసరమవుతాయని అధికారులు నివేదించారు. మైలవరం రిజర్వాయర్ నుంచి పెద్దముడియం, జమ్మలమడుగు, మైలవరం, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల్లో తాగునీటి సరఫరా చేసేందుకు రూ.380 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక సర్వారాయ సాగర్ ప్రాజెక్టు నీటిని కమలాపురం నియోజక వర్గంలోని వీరపునాయునిపల్లె, కమలాపురం, పెండ్లిమర్రి, వల్లూరు, చెన్నూరు, చింతకొమ్మదిన్నె మండలాల్లోని 326 నివాస ప్రాంతాలకు తాగునీటిని అందించేందుకు రూ.250 కోట్లు అవసరమవుతాయని అధికారులు నివేదించారు. తెలుగుగంగ అంతర్భాగమైన బ్రహ్మంసాగర్ నుంచి బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో ఎనిమిది మండలాలకు తాగునీటిన అందించవచ్చని నివేదికలో పొందుపరిచారు. తెలుగుగంగ ఎస్ఆర్-1 నుంచి దువ్వూరు, చాపాడు మండలాల్లో 104 నివాస ప్రాంతాలకు నీరందించేందుకు రూ.145 కోట్లు కోరారు. అదేవిధంగా ఎస్ఆర్- 2 నుంచి నీటిని మైదుకూరు, ఖాజీ పేట మండలాల్లోని 137 నివాస ప్రాంతాలకు తాగునీరు అందించవచ్చని, దీనికోసం రూ.85 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. ఇక బద్వేలు నియోజకవర్గంలోని ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు కూడా పెద్ద ఎత్తున నిధులు అవసరం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. అదేవిధంగా పెన్నా నది నీటిని వినియోగించుకొని ఒంటిమిట్ట మండలంలో 50 గ్రామాలకు తాగు నీరివ్వడానికి రూ.35 కోట్లు, సిద్దవటం మండలంలోని 83 నివాస ప్రాంతాలకు రక్షిత నీటిని సరఫరా చేసేందుకు రూ.45 కోట్లు అవసరమని అధికారులు నివేదికలో పొందుపరిచినట్లు తెలుస్తోంది. వీటన్నింటికి కలిపి రూ.1500 కోట్ల ప్రాథమిక అంచనాతో ప్రతిపాదన సిద్ధం చేశారు.

### స్పష్టత నివ్వని ప్రభుత్వం..

అయితే ప్రతి ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా తాత్కాలిక ఉపశమనం తప్ప తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మొదట జిల్లా అధికారులు పంపిన ప్రాథమిక నివేదికను పరిశీలించిన ప్రభుత్వం పూర్తి స్థాయి డీపీఆర్‌ను కోరింది. ఈ బృహత్తర నీటి పథకానికి సుమారు రూ.4,500 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. డీపీఆర్‌ను ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ప్రభుత్వం ఇంకా స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించలేదని తెలుస్తోంది. సూచాయిగా ఆమోదించినా అన్ని ప్రాజెక్టుల నుంచి ఒకేసారి తాగునీటి పథకాల పనులు చేపట్టాలా? లేక ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలా? అనే దానిపై కూడా ప్రభుత్వంలో కొంత గందరగోళం కనిపిస్తోంది. త్వరలో దీనిపై స్పష్టతనిచ్చి పనులు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జిల్లా అధికారులు ఆశాభావంతో ఉన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థిని అనుమానాస్పద మృతి

(మొదటి పేజీ తరువాయి)

తరలించినట్లు తెలిసింది. అక్కడ వైద్యులు పల్స్ లేకపోవడంతో రిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బంది రిమ్స్‌కు తరలించగా, అక్కడి వైద్యులు విద్యార్థిని అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు పులివెందుల నుండి ఉదయం 9.30 గంటలకు రిమ్స్‌కు చేరుకున్నారు. తమ కుమార్తె మెడపై గాయాలు కనిపించడంతో, “మా అమ్మాయిని స్కూలు యాజమాన్యమే చంపేసి ఆత్మహత్యగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు” అని వారు ఆరోపించారు. మొదట ఆమె కళ్లుచిరిగి పడిపోయిందని చెప్పిన యాజమాన్యం, తరువాత బాత్రూంలో ఆత్మహత్య చేసుకుందని చెప్పడం తరువాత బెడ్ మీద ఉరి వేసుకుందని చెప్పడం అనుమానాలు రేకెత్తిస్తోంది. విద్యార్థిని మృతి పట్ల అనుమానం వ్యక్తం చేసిన బంధువులు మార్చురీ వద్ద ఆందోళనకు దిగారు. పోస్టుమార్టం చేస్తే నిజం బయటకు రాదన్న అభిప్రాయంతో, మృతదేహంతో స్కూలుకు వెళ్లాలని నిర్ణయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మార్గమధ్యంలో వారిని అడ్డుకొని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చి వారిని



సముదాయించారు. అనంతరం బంధువులతో కలిసి స్కూలు వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. తరువాత మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## పొదల మధ్యనే ప్రయాణం



శుభ్రం చేయక ముందు



శుభ్రం చేసిన తర్వాత

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** నాయకులకు అధికారులకు చెబితే పని జరగదు అనుకున్నారో ఏమో పాపం గ్రామానికి చెందిన ఓ చిన్న నాయకుడు సానాపల్లి నాగేశ్వర్ రెడ్డి గ్రామస్తుల ఇబ్బందులు సాధక బాధకాలు చూసి పాపం తన సొంత ఖర్చులతో రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను జె.సి.బి. తో తొలగించడంతో అక్కడక్కడ పుణ్యాత్ములు ఉంటారని ప్రజలు చెప్పు కోవడం గమనార్హం... ఈ సన్నివేశాలు పెండ్లిమర్రి మండలానికి దగ్గరలోని మొయిళ్ళ కాల్వ పంచాయతీ లోని ఎస్ రామాపురం ఎస్టీ కాలనీ నుండి అయ్యవారిపల్లి గ్రామానికి వెళ్లే రహదారి..

## బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్‌లో రికార్డులు తనఖీ

(మొదటి పేజీ తరువాయి)




భక్తులు ఎక్కువగా వస్తుంటారు. కావున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అలా గే రాత్రి సమయాల్లో బీట్ వెళ్లే పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, కేసులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, ఎస్ ఐ శివప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ లు వెంకటన్న , చిన్న సుబ్బయ్య , పోలీసులు ఓబులయ్య, రమణ, రాజేష్ , నాగేష్ , రమణారెడ్డి, సాలమ్మ ఉన్నారు.

# జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంలో బద్వేల్ మండలానికి పదవులు

### ఉపాధ్యాయ హక్కుల సాధనలో ఎస్టియు అగ్రగామి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా సోమవారం వేంపల్లి పట్టణంలోని ఎస్.ఎన్.ఆర్. కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలోబద్వేల్ మండలం మరోసారి ప్రతిష్టాత్మక గుర్తింపు పొందింది అని సంఘం వారు తెలిపారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర కౌన్సిలర్‌గా యన్. వెంకటసుబ్బయ్య, అదనపు ప్రధాన కార్యదర్శిగా జి. పద్మ నాభ రావు, జిల్లా కార్యదర్శులుగా ఏ. విజయభాస్కర్ రెడ్డి, మేక రామసుబ్బయ్య గార్లు ఎన్నుకోబడడం బద్వేల్ మండలానికి విశిష్టతను చాటింది. అదేవిధంగా, అకడమిక్ కమిటీ సభ్యులుగా బి. థామస్, సోషల్ సర్వీస్ కమిటీ సభ్యులుగా బీ యన్. శివరాజు, డైరీ,క్యాలెండర్ కమిటీ సభ్యులుగా ఈ. జకరయ్య, ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా మునయ్యలను ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ ఎస్టియు ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల హక్కుల సాధనలో ముందుండే సంఘం. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, పదోన్నతులు, బదిలీలు, వేతన భత్యాల సమస్యలపై నిరంతరం కృషి చేస్తాము. అవసరమైతే ఉద్యమ పంథాలో ముందడుగు వేసేందుకు సిద్ధమే. విద్యా వ్యవస్థ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యంఅని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కన్వీనర్ చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, బద్వేల్ మండల శాఖ అధ్యక్షుడు టి. వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సుబ్బారెడ్డి, ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహులు, కే. శ్రీకాంత్, రాజేందర్ ప్రసాద్, రంతుల్లా శ్రీనివాసులు, తిరుపాలు, సి. రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి

### ఎస్.పి బంగ్లా సర్కిల్ వద్ద సైన్ బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సి.ఐ డి.కె జావీద్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ సి.ఐ డి.కె జావీద్ సూచించారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని ఎస్.పి బంగ్లా సర్కిల్ వద్ద రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచిస్తూ సైన్ బోర్డులను, బ్యారికేడ్లను ట్రాఫిక్ సి.ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ జావీద్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలకు సంకేతమని, తల్లిదండ్రులు ఎవరూ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్లేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ట్రాఫిక్ సి.ఐ సూచించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడవద్దని, కుటుంబమంతా మీ మీద ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలని, వాహనాన్ని బాధ్యతతో నడిపి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని ట్రాఫిక్ సి.ఐ డి.కె జావీద్ విజ్ఞప్తి చేశారు.

# ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో వైసిపి నాయకులు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ, చెర్లోపల్లి గ్రామంలో జగద్గురు సిద్ధ గురుస్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత కడప జిల్లా వైసిపి అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సత్య సాయినాథ్ శర్మ హాజరై సిద్ధ గురు స్వామి వారిని దర్శించి ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వహణ సభ్యులు వారిరువురిని శాలువాలతో సత్కరించారు. తదనంతరం బండలాగుడు పోటీ (ఎద్ల పందెం) కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులతో కలిసి ఆరాధన ఉత్సవాలలో పాల్గొన్నారు..

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీని కైవసం చేసుకుంటాం

### టిడిపి సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడ జరిగినా ప్రజాస్వామ్య బద్దంగానే పోటీ చేయడం జరిగింది. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలని ఉద్దేశంతో అరాచకాలు సృష్టించి నామినేషన్లు కూడా వేయకుండా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. మీరు చేసినప్పుడు తప్పుగా లేనిది మేము చేస్తే తప్ప అని వారన్నారు. మీ పార్టీకి పోటీ చేసేందుకు అభ్యర్థులు గాని పోలింగ్ బూతులలో ఏజెంట్లు గానీ మీకు దొరకరన్నారు. వేంపల్లి కు చెందిన ఒక నాయకుడు మాట్లాడుతూ మహిళలతో నామినేషన్లు వేపిస్తామని పగటి కలలు కంటూ లేనిపోని మాటలు మాట్లాడుతున్నారు ఆయనకు మునిసిపాలిటీలో ఓటు హక్కు కూడా లేదు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని విమర్శించే స్థాయి అర్హత వైఎస్ఆర్సిపి నాయకులకు లేదన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు గతం మరిచి మాట్లాడుతున్నారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పని చేశారన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపించి ఉంటే 175 స్థానాల్లో పోటీ చేస్తే కేవలం 11 స్థానాలకు ఎందుకు పరిమితమయ్యారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో మీరు ఏ విధంగా చేశారు అదేవిధంగా మేము కూడా చేస్తామని మీ నాయకులకు చెప్పాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్తల జగన్మోహన్ రెడ్డి బాల గంగిరెడ్డి గంగాధర్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

### మునిసిపల్ అధికారులకు మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి దిశా నిర్దేశం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** స్థానిక యర్రగుడిపల్లి లో నెలకొన్న నీటి సమస్య మరియు మురుగు నీటి పారుదల సమస్యలను చైర్మెన్ వరప్రసాద్ , మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు అదేవిధంగా స్థానిక ప్రజలు రేషన్ సక్రమంగా అందడం లేదని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ పురుషోత్తం, కో ఆప్షన్ చంద్రమౌళి, స్థానిక వైసీపీ నాయకులు కోల భాస్కర్ మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డి పల్లె గ్రామ సచివాలయం వద్ద నరవ నిర్మాణ కార్య నిర్వాహకులు మరియు పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు బీరం రామకృష్ణారెడ్డి సోమవారం మొక్కలు నాటి వాటికీ కంచె ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సురేంద్రనాథ్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ పోస్టర్లు విడుదల

### వైసిపి ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపి తలపెట్టిన ప్రజా ఉద్యమం పోస్టర్లను విడుదల చేసినట్లు ఆ పార్టీ వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ వెల్లడించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే పూర్తి చేసి, వీటి నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. అలాగే పిపిపి విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణతో కనువిప్పు కలిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోటి సంతకాల సేకరణలో పాల్గొని మన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళితే పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరమయ్యే అవకాశం ఎంతైనా ఉందన్నారు. వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఈనెల 12న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. ర్యాలీ అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. గత వైకాపా పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్య విద్యతో పాటు పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. వీటిలో ఏడింటిని పూర్తి చేసి, ఐదింట్లో తరగతులు ప్రారంభించారన్నారు. మిగిలిన కాలేజీలు నిర్మాణ దశల్లో ఉంచారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. వీటి కోసం జీఓ 590 ని జారీ చేసి, పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వీటికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సీపి శ్రీకారం చుట్టిందని, ప్రభుత్వ మెడలు వంచేందుకు పార్టీలకు అతీతంగా, ప్రజా సంఘాలు, మేధావులు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, నాయకులు భారతీ, కటిక చంద్ర, మణిగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, షేక్షావలి, హబిబుల్లా, చంద్రఓబుల్ రెడ్డి, ఉత్తన్న, చలపతి, కమతం రాజా, అంజీ, గణేష్, సురేంద్ర, సునీల్, షుకూర్, షామీర్, మోహన్ పవర్, మధు, సుధాకర్ వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు

### సిపి బ్రౌన్ చిత్రపటానికి ఘన నివాళులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడని, తెలుగు సూరీడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి కొనియాడారు. సోమవారం ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ సిపి బ్రౌన్ జయంతి వేడుకలు అధికార పూర్వకంగా నిర్వహించాలని, కూటమి ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమన్నారు. ఆయన ఆంగ్లేయుడు ఉన్నప్పటికీ ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున భారత్‌లో అధికారిగా కడపలో ఇళ్లు కొన్నారని, తెలుగు భాష నేర్చుకుని నిఘంటువు రచించారన్నారు. వేమన పద్యాలు సేకరించి, ప్రచురించి తెలుగు భాషాభివృద్ధికీ ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన జ్ఞాపకార్థం జానమద్ది హనుమత్ శాస్త్రీ కృషితో బ్రౌన్ ఇంటిని గ్రంధాలయంగా ఏర్పాటు చేశారన్నారు. అయితే గత వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం చారిత్రక తప్పిదమని, కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించడం దురదృష్టకరమన్నారు. తెలుగు భాషపై చిత్తశుద్ధి ఉంటే తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉద్యోగాల్లో, ఉన్నత విద్యా ప్రవేశాల్లో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అమర్, ఉత్తన్న, నాగరాజు, శ్రీను, బద్రీ, వేమయ్య, వినయ్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు



సింహాద్రిపురం,మేజర్‌న్యూస్ : కార్తిక మాసం మూడవ సోమవారం సందర్భంగా సింహాద్రిపురం మండలంలోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి సోమవారం తెల్లవారుజాము నుంచి పరమేశ్వరుని భక్తులందరూ ఆయా శైవ క్షేత్రాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో దీప దూప నైవేద్యాలను సమర్పించి ఆ పరమేశ్వరుని తమ తమ కోర్కెలు నెరవేర్చవలసిందిగా ప్రార్థించారు. ఆలయాలలో అర్చక స్వాములు పంచామృతాభిషేకాలతో అభిషేక,అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. శివక్షేత్రాలు విద్యుత్ దీపాలంకరణలతో పాటు మామిడి తోరణాలతో అలంకరించారు భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. మండలంలోని రామేశ్వర ఆలయం,గురజాల గుట్ట, బిదినంచెర్ల, అగ్రహారం, నిడిజ్జ, భానుకోట తదితర ఆలయాలలో మహిళలు ప్రత్యేకంగా కార్తీక దీపాలను వెలిగించారు.

## హరహర మహాదేవ శంభో శంకర





తొండూరు, మేజర్‌న్యూస్ : కార్తిక మాసం మూడవ సోమవారం సందర్భంగా తొండూరు మండలంలోనిబోడివారిపల్లె గ్రామ సమీపంలోని శ్రీ గవిలింగేశ్వరా స్వామి,మల్లెల దేవరకోన,కన్యాకలచెలిమి క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి సోమవారం తెల్లవారుజాము నుంచి పరమేశ్వరుని భక్తులందరూ ఆయా శైవ క్షేత్రాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో దీపదూప నైవేద్యాలను సమర్పించి పరమేశ్వరుని తమ కోర్కెలు నెరవేర్చవలసిందిగా ప్రార్థించారు.ఆలయాలలో అర్చకులు పరమేశ్వరునికి పంచామృతాభిషేకాలతో అర్చనలు నిర్వహించి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.శివ క్షేత్రాలు విద్యుత్తు దీపాలంకరణలతో పాటు మామిడితోరణాలతో అలంకరించారు భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. తదితర ఆలయాలలో మహిళలు ప్రత్యేకంగా కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## శానిటేషన్ సూపర్‌వైజర్స్‌ను తొలగించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### జెసికి సీఐటీయూ నాయకుల వినతి



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :గత పదిహేను సంవత్సరాలుగా రిమ్స్ జిజిహెచ్ నందు పనిచేస్తున్న శానిటేషన్ సూపర్వైజర్స్‌ను అకారణంగా తొలగించడం అన్యాయమని, వారిని వెంటనే విధులకు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ శ్రీనివాస్‌ల రెడ్డి, ఆప్సాస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య,ఆప్సాస్ జిల్లా అధ్యక్షులు పవన్ శానిటేషన్ సూపర్వైజర్స్ వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా జిల్లాలో 15సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని తొలగించడం సరైనది కాదన్నారు .చదువు పేరుతో తొలగిస్తామని మౌఖికంగా ఆదేశాలు ఇవ్వడం సరైనది కాదన్నారు. కాంట్రాక్టర్, వర్కర్లను బెదిరించడం దుర్మార్గమని తెలిపారు. తొలగించిన కార్మికులను విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల కార్మికులను తీసేస్తామని భయాందోళన సృష్టించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని కాంట్రాక్టర్‌పైన చర్యలు తీసుకోవాలన్నారు. లేబర్ యాక్ట్ కు భిన్నంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా పద్మావతి హాస్పిటల్ మేనేజ్మెంట్ సర్వీస్ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. విధులకు తీసుకోకపోతే సమ్మెలకు వెళ్తామని తెలియజేశారు.

## ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తోపాటు డిఆర్‌ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగావెళ్లి పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశితగడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అర్జీలు బియాండ్ఎస్ఎల్‌ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

### ప్రజల నుంచి వచ్చిన వినతులు

కడపకు చెందిన అజ్మత్ అలీ మా కుమారునికి సదరం సర్టిఫికెట్ మంజూరు చేసి వికలాంగుల పింఛన్ ఇప్పించవలసిందిగా కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. కాజీపేట మండలం మూలవారిపల్లి గ్రామానికి చెందిన లింగయ్య పక్షవాతంతో కాలు చెయ్యి పడిపోయాయని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలంటూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. పెద్దముడియం మండలం నెమళ్ళదిన్నె గ్రామానికి చెందిన సోమన్న మా గ్రామంలో 1.52 ఎకరాల వ్యవసాయ భూమిని సర్వే చేయించి ఆన్లైన్ ఎక్కించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. జడ్పీ సీఈఓ ఓబులమ్మ, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి

### అధికారులు పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి .. ఎంపీడీవో సుబ్బారెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి, ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి లు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవోసుబ్బారెడ్డి వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో లు మాట్లాడుతూ మండల అధికారులు పెండింగ్అర్జీలపై దృష్టిసారించి త్వరితగతిన పరిష్కారం అందించాలన్నారు. విజ్ఞప్తులను సంబంధిత అధికారులు, క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలనిసూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి.పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం,ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శివకుమార్, ఉపాధిహామీ ఏపిఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## బేల్దారి సంఘం మాజీ అధ్యక్షుడు పెద్ద వీరయ్యను పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని రాయల్ కాపునాడు కార్యవర్గ సభ్యుడు, వైఎస్ఆర్సిపి కార్యకర్త, బేల్దారి సంఘం మాజీ అధ్యక్షుడు, ఆలమూరు పెద్ద వీరయ్య, కాలుకు ఇన్ఫెక్షన్ అయిన కారణంగా ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా, పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, నూర్ బాషా మాజీ కార్పొరేషన్ చైర్మన్ రసూల్, మార్కెట్ యార్డ్ మాజీచైర్మన్ చిన్నప్ప, రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు ,కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్ పురుషోత్తం, కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి ,అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ ,వైఎస్ఆర్సిపి నాయకుడు కృష్ణమూర్తి, వైసిపి కార్యకర్తలు ఆలమూరు పెద్ద వీరయ్య కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది

## నిరసన ర్యాలీకి తరలిరావాలని పిలుపు



పులివెందుల మేజర్‌న్యూస్ : ప్రభుత్వం చేస్తున్న వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతుగా ఎంపీ అవినాష్‌రెడ్డి నాయకత్వంలో పాతఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీవోకార్యాలయం వరకు నియోజకవర్గస్థాయి ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. ఉచిత వైద్యం ఉచిత విద్యమన హక్కు అని ఉద్యమించే కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరుగుతుంది అని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎస్టీయు స్టేట్ కౌన్సిలర్‌గా వెంకటేశ్వర బాబు

### ఎస్టీయు లో మరికొందరి నియామకం



దువ్వూరు, మేజర్‌న్యూస్ : ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్‌గావెంకటేశ్వరబాబు నియమితులయ్యారు. దువ్వూరు మండలంలోని ఉపాధ్యాయులకు ఎస్టీయూలో పదవులు లభించాయి. ఎస్టీయూలోరాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశం వేంపల్లిలో నిర్వహించారు. మైదుకూరు రీజియన్ నుండి స్టేట్ కౌన్సిలర్‌గా దువ్వూరు మండలం కృష్ణంపల్లె ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న ఎమ్.వెంకటేశ్వర బాబు నియమితులయ్యారు.మరియు మైదుకూరు రీజియన్ కో-కన్వీనర్‌గా జగన్నాథరావ్ పట్నాయక్, రీజియన్ ఉపాధ్యాయవాణి కన్వీనర్ గా రమేష్ బాబు, జిల్లా కల్చరల్ కమిటీ సభ్యులుగా నాగరాజు, అకడమిక్ కమిటీ మెంబర్ గా నాగేంద్ర నియమితులయ్యారు. ఎస్టీయూలో పదవులు పొందిన వారికి దువ్వూరు మండల శాఖ ఎస్టీయు అధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ రామయ్య మరియు మండల నాయకులు రవి కుమార్ రెడ్డి, మురళీ, నరసింహారెడ్డి, బాషా, భాస్కర్, సుబ్బారెడ్డి, శ్రీను, శంకర్, దుర్గాప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు సి.వీరారెడ్డి అభినందనలు తెలియజేశారు.

## లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డుకు మహమ్మద్ మునీం ఎంపిక



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం మూలవంకలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల(ఉర్దూ)లో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న మహమ్మద్ మునీం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక 'లైఫ్‌టైమ్‌అచీవ్మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, ఉర్దూ భాష అభివృద్ధికి మహమ్మద్ మునీం చేసిన కృషి, విద్యారంగంలో ఆయన అందించిన సేవలు, సాధించిన ప్రగతి, విద్యార్థులపై చూపిన ప్రభావం దృష్ట్యా ఈ అవార్డుకు ఆయన్ను ఎంపిక చేసినట్లు తెలిపింది. విజయవాడలో నిర్వహించబడనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మైనారిటీశాఖమంత్రి చేతులమీదుగా ప్రదానం చేయబడనుంది. తోటిఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మహమ్మద్ మునీంకు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు యువరాజు ఎంపిక



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని అంగడి వీధిలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి చదువుతున్న యువరాజ్ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ స్కూల్‌లో ఈ నెల 8న నిర్వహించిన కోకో ఎంపిక పోటీల్లో యువరాజ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి కోకో క్రీడల్లో యువరాజ్ పాల్గొననున్నాడు. యువరాజ్ ఎంపికపై వ్యాయామ ఉపాధ్యాయుడు అగ్గిరప్పతో పాటు ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేశారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కార్తీక మూడో సోమవారం కావడంతో పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో ఉన్న మిట్ట మల్లేశ్వరునికి పూజలు అభిషేకాలు నిర్వహించారు అలాగే పులివెందుల మండల పరిధిలోని కణంపల్లె నామా గుండు సిద్ధ లింగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు కార్తీకదీపం వెలిగించి మల్లికార్జునపురంలో కొలువై ఉన్న గుండాలయ్య కోన పంచలింగాలకోన మోట్నూతలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోన గవేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అన్నప్రసాదాలు అందజేశారు.

## భక్తిశ్రద్ధలతో కార్తికమాస పూజలు





**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కార్తిక మూడవ సోమవారం సందర్భంగా మండల పరిధిలోని పాత దువ్వూరులో భీమలింగేశ్వర స్వామి ఆలయం నందు, నీలాపురం సమీపంలోని గుడిపాడు, పెద్దజొన్నవరం, పెద్దసింగనపల్లె, గొల్లపల్లె, కానగూడూరు, ఇడమడక గోపులాపురం గుండాల ఈశ్వర స్వామి, నల్లమల్ల అడవులలో వెలిసిన మల్లెగుండేశ్వర స్వామి శివఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అన్ని శివాలయాలలో దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. అలాగే ఏంకుపల్లె పంచాయతీ లో గల కాశిరెడ్డి నాయన ఆశ్రమం లో భక్తుల సహాయంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్తీక సోమవారం రోజున చేసే ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయడంవల్ల ఏడు జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు, శివయ్యకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం మొత్తం శివయ్యకు ప్రీతికరమైన నది అందులో కార్తీక సోమవారాని కి ప్రత్యేకత ప్రాముఖ్యత ఉంది. ఉపవాసం ఉండి శివయ్యకు ప్రత్యేక పూజల చేస్తే పాపాలు తొలగిపోతాయి. మోక్షం లభిస్తుందని పురాణం చెబుతుందని, కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం శివయ్యకు అభిషేకం చేయడం దానధర్మాలు చేయడం దీపారాధన చేయడం వంటివి భక్తులు చేస్తారని కార్తీక సోమవారం ప్రారంభం అయితే అది శుభ ఫలితాలకు సాంకేతికమని పండితులు చెబుతారు. కార్తీక మాసంలో పురాణం చదవడం వినడం కూడా మంచిదని పండితులు చెబుతూ ఉంటారు.కార్తీక మాసంలో సోమవారం రోజున శివయ్యను భక్తితో ఆరాధిస్తే పుణ్యం వస్తుందని భక్తులు భావిస్తారు. రాత్రికి వివిధ గ్రామాలలో హరి భజన కోలాటం నిర్వహించారు

# సూపర్ సిక్స్ సూపర్ హిట్

### హామీలన్నీ అమలు చేస్తున్నాం - సుపరిపాలనకు కేరాఫ్ చంద్రబాబు - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలన్నీ సూపర్‌హిట్‌గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ద్వారకానగర్‌లో ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, అయితే జరుగుతున్న అభివృద్ధి, రానున్న పరిశ్రమలు మింగుడుపడని ప్రతిపక్ష పార్టీ నాయకులు విషపు విమర్శలు చేస్తున్నారన్నది ప్రజలకు బాగా తెలుసని చెప్పారు. అధికారంలో ఉండి పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాల్సింది పోయి, రాష్ట్రం నుండి పరిశ్రమలను వెళ్లగొట్టి, నిరుద్యోగులను ఇతర రాష్ట్రాల బాట పట్టించి, ప్రజల్లో అభాసుపాలై 11 సీట్లకు పరిమితైన వైసిపి ప్రతిపక్షంలో నిలిచి రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల దారులను బెదిరిస్తూ, అభివృద్ధిని అడ్డుకుంటుందని తీవ్రస్థాయిలో ఆయన ఆరోపించారు. అధికారం ఉంది కదా అని లిక్కర్, ఇసుక, మట్టి, సహజ వనరులను కొల్లగొట్టి కోట్ల రూపాయలు వెనకేసుకున్నది ప్రజలకు తెలియనిదా అని ఆయన నిలదీశారు. సుపరిపాలనకు కేరాఫ్ చంద్రబాబు నాయుడు అని రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంలో సమర్థుడు చంద్రబాబు అనే ప్రజలు ఆయనకు పట్టం కట్టారని చెప్పారు.

### అప్పుల నుంచి బయట పడుతున్నాం

వైసీపీ చేసిన అప్పుల కుప్పల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే బయటపడుతుందని చెప్పారు. చంద్రబాబుపై నమ్మకంతో పరిశ్రమల పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు పయనిస్తున్నారని, గూగుల్ డేటా సెంటర్ రిఫైనరీ పెట్టుబడులు, విశాఖలో మిట్టల్ ఉక్కు, సిఐఐ సదస్సుల పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టే అందుకు ముందుకు వచ్చారన్నారు. ఓర్వకల్లు, కొప్పుటి పారిశ్రామిక హబ్బుగా రూపు దిద్దుతున్నారని అన్నారు. కృష్ణా జలాలను తమిళనాడు వరకు తీసుకు వెళుతున్నామని, జిఎన్‌ఎస్‌ఎస్ పూర్తి చేస్తామనిచెప్పారు. కృష్ణా జలాలను రాయలసీమకు, గోదావరి జలాలు కృష్ణ బేసిస్కు అందిస్తారని, గ్రీన్ ఎనర్జీ రంగంలో 20వేల మెగావాట్ల విద్యుత్తు రాయలసీమ, ప్రకాశం, విశాఖలో పెట్టుబడులు పెట్టనున్నారని అన్నారు. విద్యుత్తును రాష్ట్రాలకు అందించే విధంగా ఉత్పత్తి చేయనున్నామని, సంపద సృష్టించడం ద్వారా ప్రభుత్వానికి పన్నుల ద్వారా ఆదాయం చేకూరుతుందని అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన కొనసాగుతుందని, కేంద్ర ప్రభుత్వ పూర్వోదయ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. తుఫాను నష్టాన్ని టెక్నాలజీ ద్వారా నివారించగలిగామని, చంద్రబాబు హైదరాబాదు నుండి పాలన చేస్తున్నారని గగ్గోలుపెట్టిన జగన్ ఏ రాష్ట్రంలో ఉన్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు అందరికీ 15000 అందించామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, చెప్పిన పథకాలు అమలు చేశామన్నారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల పెట్టుబడి దారులను భయభ్రాంతులకు గురి చేయొద్దని హితోపదేశం చేశారు.

## పోషకాహారంతోనే రక్తహీనత నివారణ

### తొట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్



**బద్వేల్‌రూరల్ మేజర్‌న్యూస్ :** రక్తహీనతను నివారించాలంటే పోషకాహారం తీసుకోవాలి అనితొట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ తెలిపారు. తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోసోమవారం డాక్టర్ ప్రధానమంత్రి సురక్షితమాతృత్వ అభియాన్ ప్రోగ్రామ్ జరగడమైనది. ఈ ప్రోగ్రాం నందు డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు కాన్పు సమయంలోను ఏదైనా రుగ్మతలు ఉన్నా 108 వాహనము ఉపయోగించుకొని ఆస్పత్రులకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది పేర్కొనడమైనది, ఈ కార్యక్రమంలో పోషకాహారం గురించి ఆసుపత్రుల్లో జరుగు కాన్పుల విషయాలను గురించి జననీ సురక్ష ప్రోగ్రాం జననీ శిశు సురక్ష ప్రోగ్రామ్ గురించి వాటి యొక్క ఆవశ్యకతను గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడమైనది అదే విధంగా అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పోషకాహారము ఏ.ఎన్.ఎం గారి ఇచ్చినటువంటి ఐరన్ మాత్రలు ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా చూసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నది, ప్రతి నెల 9వ తారీఖున తొట్టిగారి పల్లె నందు డాక్టర్ శివ లలిత స్త్రీ వ్యాధి నిపుణుల చేత ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించి ఉచిత రక్త పరీక్షలు ఉచిత వైద్యము చేయబడునని గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరము కావున ఆడపిల్లలను పుట్టిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదంతో గర్భిణీ స్త్రీలు అందరికీ లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన కల్పించడం అయినది. అనంతరము బద్వేల్ సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ నిపుణుల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించి గర్భిణీ సమయములో చేసుకొనవలసిన జాగ్రత్తలు ఆస్పత్రుల యొక్క ప్రాముఖ్యతను గురించి, వివరించడమైనది. కార్యక్రమంలో డాక్టర్ జి.రాజేష్ కుమార్ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత ప్రైవేట్ సంజీవిని హాస్పిటల్ బద్వేల్ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏ.ఎన్.యంలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థినులకు బహుమతులు అందజేత

**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** బాలికదినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, 1098 హెల్ప్‌లైన్ ,సైబర్ నేరాలు మొదలైన అంశాలపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దువ్వూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లారెడ్డిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచనపల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లబసాయపల్లె నందు వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది అని ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి తెలిపారు. పోటీలలో గెలుపొందిన కె.పూర్ణిమ, కవిత, నాగనవీన, కావ్య శ్రీలకు చాపాడు సిడిపిఓ ముంతాజ్‌బేగం, సూపర్వైజర్ వరలక్ష్మి, సోషల్‌వర్కర్ విజయకుమారి,ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బహుమతులు అందించడం జరిగినది.

## మహిళా డిగ్రీ కళాశాలలో బోటనీ బ్రిడ్జ్ కోర్స్

### ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం - ప్రిన్సిపల్

**కడప మేజర్ న్యూస్ :** కడపలోని ఎస్.కే.ఆర్ అండ్ ఎస్.కే.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో 2025%-%26 విద్యా సంవత్సరానికి బోటనీ గ్రూపులో చేరిన విద్యార్థినుల కోసం బ్రిడ్జ్ కోర్సును బోటనీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు, కళాశాల విద్యా ఆదేశాల మేరకు, మొదటి ఫేస్‌లో చేరిన విద్యార్థినులకు చేరిన సమయం నుండి ఇప్పటివరకు ఈ కోర్సు కొనసాగుతోంది, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వేముల సలీంభాష మాట్లాడుతూ, “బ్రిడ్జ్ కోర్సు ద్వారా విద్యార్థులు డిగ్రీ సిలబస్‌పై స్పష్టత సాధిస్తారు. ఇది వారికి పునాది బలపరుస్తుంది” అని పేర్కొన్నారు, బోటనీ విభాగాధిపతి డా. పి.సుబ్రహ్మణ్యం తెలిపారు, అగ్రికల్చర్, సెరికల్చర్ తదితర డిప్లమాల నుండి వచ్చిన విద్యార్థినులు, ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు డిగ్రీ సబ్జెక్టులకు అనుగుణంగా అవగాహన కలిగించడానికి ఈ కోర్సును రూపొందించామని తెలిపారు, బ్రిడ్జ్ కోర్స్ ప్రారంభానికి ముందు మరియు అనంతరం పరీక్షలు నిర్వహించి విద్యార్థుల పురోగతిని అంచనా వేస్తామని అన్నారు, బోటనీ విభాగానికి చెందిన నాగరత్నమ్మ, అనురాధలు విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేశారు, కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రిన్సిపల్ డా. సలీం భాష బోటనీ విభాగ సిబ్బందిని అభినందించారు.





# మట్టి మిద్దె కూలి వృద్ధురాలు మృతి

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగమురళి




ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ మట్టి మిద్దె కూలి ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని వలస పల్లె గ్రామానికి చెందిన నలబల్లె వీరమ్మ (60) అదే గ్రామంలో నివాసముంటుంది. నలబల్లె వీరమ్మ ఇంట్లో తెల్లవారుజామున నిద్రస్తున్న సమయంలో మట్టి మిద్దె పైకప్పు ఆమెపై కూలిపోయింది. ఉదయం కోడలు వీరమ్మ నిద్ర లేపేందుకు వెళ్లగా ఎంత పిలిచినా తలుపు తీయలేదు. తలుపు వద్దకు వెళ్లి చూడగా మిద్దె పైకప్పు కూలిపోయిన విషయాన్ని గమనించి స్థానికులకు తెలిపింది. స్థానికులు హుటాహుటిన మట్టిని తొలగించి ఆమెను బయటకు తీశారు .అప్పటికే ఆమె మృతి చెందింది. సంఘటన స్థలానికి సీఐ విశ్వనాథ్ రెడ్డి, ఎస్సై నాగ మురళీలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వలస పల్లె గ్రామం సమీపాన సిమెంట్ పరిశ్రమ ఉంది. ఆ సిమెంట్ పరిశ్రమకు అవసరమైన నాపరాయిని బ్లాస్టింగ్ చేయడం ద్వారా ఇళ్లకు నెర్రలు చీలి కూలిపోతున్నాయని గ్రామస్తులు సిఐ విశ్వనాద్‌రెడ్డికి తెలియజేశారు. మృతదేహంతో పరిశ్రమ వద్ద ధర్నా చేపడతామని వారు తెలిపారు. ఈ విషయం సిమెంట్ పరిశ్రమ యాజమాన్యానికి తెలపడంతో చివరి జువారి సిమెంట్ పరిశ్రమ ముఖ్య భద్రత అధికారి నాగమల్లేశ్వరరావు స్థలాన్ని చేరుకొని సమస్యను జువారి సిమెంట్ పరిశ్రమ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూత



ఖాజీపేట మేజర్‌న్యూస్ : అవసరాలకే బంధాలు అనుకునే నేటి కాలంలో అంతకు మించి అనే బంధమే స్నేహం. సంతోషం, బాధ ఏదైనా నేనున్నానంటూ తోడు నిలిచేది స్నేహమొక్కటే. ఖాజీపేట మండలం హైస్కూలులో 2004-2005 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో స్థిరపడి.. ఒక్కో ప్రాంతంలో ఉంటున్నా.. తమ స్నేహబంధాన్ని మాత్రం కొనసాగిస్తున్నారు. కష్టంలో ఉన్న మిత్రులను అందరూ కలిసి ఒక్కటిగా నిలిచి ఆదుకుంటూ ఇతరులకు ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. ఇటీవల కాలంలో ఆటో నడుపుకొని జీవిస్తున్న తమ స్నేహితుడు ఖాజీపేట కు చెందిన మౌలాలి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మౌలాలి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న స్నేహితులు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. 98 వేల రూపాయలు సొమ్ము పోగుచేసి మౌలాలికి అందజేశారు. కష్టంలో ఉన్న స్నేహితుడికి ఆర్థిక చేయూతతో స్నేహ పరిమళాన్ని చాటారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యారంగంలో ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కారాని ప్రత్యేక కృషి చేస్తానని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి అన్నారు. ఆ మేరకు ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షునిగా వేంపల్లెకు చెందిన నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రెండేళ్లకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మౌలాలి, పరిశీలకుడు రాష్ట్ర అదనపు కార్యదర్శి శివశంకర్ లు వ్యవహరించారు. సోమవారం నూతన కార్యవర్గ వివరాలను రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు సురేష్ బాబు ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, ఆర్థిక కార్యదర్శి సుబ్రమణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు మల్లు రఘునాథ్ రెడ్డి, ఇలియాస్ బాషా, బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, వెంకట సుబ్బయ్య, చెన్నకేశవరెడ్డి, రవిశంకర్ రెడ్డి, పెంచలయ్య, వెంకటేశ్వర బాబు, కుందా భాస్కర్, మస్తాన్, కృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య, జీసిఎం రెడ్డి, కరీం, చంద్రశేఖర్, రవికేశవ్ రావు, పుల్లయ్య, చంద్రహాసరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి, నాగేంద్ర, భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా తో పాటు జిల్లా ఆయా విభాగాల్లో సభ్యులు నియమితులయ్యారు.

# తెలుగు సాహితీ లోకానికి సూరీడు.. సీపీ బ్రౌన్

## జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కలెక్టరేట్‌లో ఘనంగా సిపి బ్రౌన్ జయంతి ఉత్సవాలు



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ : తెలుగు సాహితీ లోకానికి వెలుగునిచ్చిన సూరీడు, తెలుగు భాషోద్ధరణకు విశేష కృషి చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సీపీబ్రౌన్) సేవలు ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కొనియాడారు. సోమవారం సాయంత్రం సిపి బ్రౌన్ 227వ జయంతి ఉత్సవాలను కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో రాష్ట్రీయ ఉత్సవంగా ఘనంగా నిర్వహించారు.

ముఖ్యఅతిథిలుగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడుతో పాటు.. భాషా పరిశోధకులు డాక్టర్ భూతపరి గోపాల కృష్ణ, వల్లూరు జడ్పీ హైస్కూల్ తెలుగు పండిట్ డాక్టర్ జీవీ సాయిప్రసాద్, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, జిల్లా టూరిజం, ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాషా ప్రియులకు సిపి బ్రౌన్ చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం.. "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయమన్నారు. సి.పి.బ్రౌన్ ఈస్ట్ ఇండియా ఉద్యోగిగా మన దేశానికి వచ్చి తెలుగు నేర్చుకోవడమే కాకుండా.. తెలుగు భాషను ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా పరిమళింపజేసిన మహెూన్నతమైన వ్యక్తి అన్నారు. సి.పి బ్రౌన్ సేకరించిన గ్రంథాలను భద్రపరచడంలో జానమద్ది హనుమచ్ఛాస్త్రి తన శేష జీవితాన్ని అంకితం చేశారన్నారు.

తెలుగు పండిట్ డాక్టర్ జీవీ సాయిప్రసాద్ "బ్రౌన్ ఉద్యోగ ప్రస్థానం జీవితం" అనే అంశాన్ని ప్రస్తావిస్తూ.. సిపి బ్రౌన్ గారు కేవలం భాషా పరిశోధకుడిగానే కాక, తెలుగు, సంస్కృతం, హిందీతో సహా అనేక భారతీయ భాషలకు ఆంగ్ల అనువాదకుడిగా పేరు గాంచారన్నారు. ఆయన కృషి వల్ల అనేక వ్యాసాలు, పుస్తకాలు, ముఖ్యంగా నిఘంటువులు వెలువడ్డాయన్నారు.

డాక్టర్ భూతపరి గోపాల కృష్ణ "బ్రౌన్ సాహితీ సేవ"అనే అంశంపై గొప్పగా వివరించారు. వేమన, సుమతి శతకాలతో పాటు పల్నాటి యుద్ధం వంటి కావ్యాలను.. నన్నయ్య, తిక్కన, పోతన వంటి కవుల రచనలను ముద్రించి, తెలుగు సాహిత్యానికి పునరుజ్జీవం కల్పించారన్నారు. తెలుగు జాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా బ్రౌన్‌ను పరిగణిస్తారని అన్నారు.

### తెలుగు భాషకు ఆకర్షితుడై..

బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ.. విదేశీయుడు అయినా కూడా సిపి బ్రౌన్ తెలుగు భాషకు ఆకర్షితుడై తెలుగు భాషను నేర్చుకొని తెలుగు భాషకు ఎవరు చేయలేని సేవను చేసిన కారణజన్ముడు అని తెలుగువారు మరచిపోకూడని మహెూన్నత వ్యక్తి, తెలుగు సాహిత్య అభివృద్ధి కి విశేష కృషిచేసిన ఆంగ్లేయుడు సిపి బ్రౌన్ అని అన్నారు. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన కృషి.. ప్రతి తెలుగు జాతీయుడి హృదయంలో చిరస్థాయిగా చెరగని ముద్రను వేశారన్నారు.

ార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథులచే సిపి బ్రౌన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన గావించి.. వక్తల ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు రాజారత్నం ఐజాక్, తెలుగు పండిట్ రాజారెడ్డి, ం పాల్గొన్నారు..

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా పరిశుభ్రమైన,హరిత గ్రామం థీమ్ పై జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమం సోమవారం చెన్నూరు మండల పరిషత్ సభాభవనంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా పర్యావరణహితంగా మార్చడంలో ఎస్‌డబ్ల్యూసీపీ నిర్వహణ, బాధ్యతలు,అమలు విధానాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ప్రధాన ప్యాకల్టీగా ఉన్న సరళ పంచాయతీ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అనంతరం జమ్మలమడుగు డి.ఎల్.డి.వో రామాంజనేయులు, జమ్మలమడుగు డి.ఎల్.పి.ఓ నూర్జహాన్, కడప డి.ఎల్.పి.ఓ విజయభాస్కర్, జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి పరిశుభ్రమైన గ్రామాల కోసం చేపట్టాల్సిన విధులపై పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డీటీఎం, డిపిఆర్సి ఆర్పీలు, ఎఫ్టిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పర్యటించిన జడ్పీ సీఈవో



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓబులమ్మ సోమవారం ముద్దనూరు మండలంలోని కే కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఓబులమ్మ శానిటేషన్ పనులకు సంబంధించి ఇంటింటి చెత్త సేకరణ ఎలా జరుగుతుందన్న విషయమై ప్రజలతో మాట్లాడారు. అలాగే ఎస్సీ కాలనీ సందర్శించి అక్కడ ఉన్న మురికి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో రాధాకృష్ణవేణి,డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సౌభాగ్య లక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నట్లు డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు వివరించారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనండి

## మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పిలుపు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన జరిగే ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మైదుకూరు వైస్సార్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 12వ తేదీన జరుగు ర్యాలీ పోస్టర్ ను అయన విడుదల చేశారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ పేరుతో తమ అనుకూలమైన వారికి దోచి పెట్టేందుకు కృషి చేస్తున్నాడని అందులో భాగంగానే వైఎస్ఆర్ జిల్లా పులివెందుల మెడికల్ కాలేజీలోని అధునాతన పరికరాలను అక్కడినుండి ఇతర కాలేజీలకు తరలించడమే ఉదాహరణగా చెప్పారు. పేద ప్రజల పిల్లలకు విద్యా, నాణ్యమైన వైద్యం అందని ద్రాక్ష పండులాగా మారుతుందని లక్షల కోట్లు విలువచేసే ప్రజల ఆస్తులను చంద్రబాబు దోచుకొని తమవారికి ఇవ్వాలనే దురుద్దేశంతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రజల అభిప్రాయం మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయంగా నిర్వహిస్తున్నామన్నారు, ఈ సంతకాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు ఉండదనే భారీ ర్యాలీకి సిద్దపడ్డామని తెలిపారు. ఇప్పటికే 48 మంది ఎమ్మెల్యేలు చంద్రబాబుకు అందుబాటులో లేరని ముమ్మందు ఎవరు చంద్రబాబు దగ్గర ఉండరని అన్నారు. ఈ అబద్దాలా నాయుడు దగ్గర ఎవరు ఉండే పరిస్థితి లేదన్నారు. అలాగే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో విజయం సాధించి మళ్లీ వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తప్పకుండ ముఖ్యమంత్రి అవుతారని గుర్తుచేశారు. అప్పుడు రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తారని అన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు, ఏపీ లింగన్న, పట్టణ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి,పల్లపోతుల కిరణ్మయి, మహబూబ్ చాన్, దువ్వూరు మండల కన్వీనర్ ఇరగంరెడ్డి, శంకర్ రెడ్డి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మైదుకూరు మాజీ సిండికేట్ బ్యాంక్ చైర్మన్ మూలే సుధాకర్ రెడ్డి, కాజీపేట మండలం కొత్తపల్లి సర్పంచ్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల భూములు కబ్జా



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ మండల కేంద్రంలోని కామ్రేడ్ సుందరయ్య భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం మైదుకూరు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్ అధ్యక్షతన జరిగింది.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కడప జిల్లాలో పాలక, ప్రతిపక్ష పార్టీల ముఖ్య నేతలే వర్గ సంక్రమ రాజకీయాలతో బడుగు, బలహీన వర్గాల భూములను కబ్జా చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా గ్రామీణ ధనిక పెత్తందారి వర్గాల దుర్మార్గాలను ప్రతిఘటిస్తూ గ్రామ, గ్రామాన ప్రతిఘటన పోరాటం ప్రారంభం కావాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అంగన్వాడీలను,రేషన్ డీలర్లను, ఫీల్డ్ అసిస్టెంట్లను మారుస్తున్నారని, అధికారులను బదిలీలు చేస్తున్నారని ఇది అప్రజాస్వామిక చర్య అన్నారు. జిల్లాలో రైతులకు ఎరువుల కొరత తీవ్రంగా ఉందని,మొంథా తుఫాన్ వల్ల జిల్లాలో వరి, మొక్కజొన్న, మినుము, మిరప, ఉల్లి, పత్తి, అరటి పంటలు సుమారు రెండు వేల ఎకరాలు రైతుల పూర్తిగా నష్టపోయారన్నారు.ఇప్పటివరకు అధికారులు సరైన అంచనా కు రాలేదని వెంటనే రైతులను కలిసి పంట నష్టం అంచనా వేసి వారికి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్ , బ్రహ్మంగారి మఠం మండల కార్యదర్శి జి.సునీల్ కుమార్, సిపిఎం శాఖ కార్యదర్శులు, సభ్యులు హాజరయ్యారు.

# గిరిజన బాలికల వసతిగృహ ఘటనపై దళిత సంఘాల ఆగ్రహం

### సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్
కడప జిల్లా అక్కాయపల్లెలోని గిరిజన కళాశాల బాలికల వసతిగృహంలో చోటుచేసుకున్న ఘోర నిర్లక్ష్య ఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వసతిగృహంలో క్రమశిక్షణ లేకపోవడంతో మైనర్ విద్యార్థిని గర్భవతిగా మారి, నవంబర్ 5వ తేదీ అర్ధరాత్రి కడప రిమ్స్‌లో ప్రసవించిన విషయం వెలుగులోకి రావడంతో ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహజన సోషలిస్టు పార్టీ కడప జిల్లా అధికార ప్రతినిధి కె. మాతయ్య మాదిగ డిమాండ్ చేశారు.మాతయ్య మాదిగ వివరించిన ప్రకారం, గతంలో హాస్టల్ వార్డెన్‌గా పనిచేసిన వెంకట లక్ష్మీదేవి మరియు వంటమనిషి తులసమ్మ విద్యార్థినులను రాత్రివేళల్లో విచ్చలవిడిగా బయటకు వెళ్లేందుకు అనుమతించడం ద్వారా ఈ దుర్ఘటనకు పరోక్ష కారణమని ఆరోపించారు. తులసమ్మ బాలికలను బయట వ్యక్తులతో పంపిస్తూ, వారు ఇస్తున్న మద్యం, బిర్యానీ, డబ్బులను స్వీకరిస్తూ విద్యార్థినుల జీవితాలతో ఆడుకున్న వైనం చివరకు ఈ పరిస్థితికి దారితీసిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అనియంత్ర పరిస్థితులను నియంత్రించేందుకు కృషి చేసిన ప్రస్తుత వార్డెన్ కళావతిని ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, వివరణ కూడా కోరకుండా అకస్మాత్తుగా సస్పెండ్ చేయడం అత్యంత అన్యాయమని మాతయ్య మాదిగ ఖండించారు. రెండు నెలల క్రితం నియమితులైన ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, గత వార్డెన్ లక్ష్మీదేవి మరియు వంటమనిషి తులసమ్మ తప్పిదాలను దాచేందుకు కళావతి పై తప్పుడు నివేదికను తయారు చేసి కలెక్టర్‌కు పంపినట్లుగా ఆరోపించారు.గతంలో కూడా లక్ష్మీదేవి పర్యవేక్షణలో అనేక అసాంఘిక సంఘటనలు చోటుచేసుకున్నాయని, పానీపూరి విక్రేతతో వెళ్లిన విద్యార్థిని ఘటన, వ్యక్తిగత వివాదాలతో ఒక బాలిక గొంతుకోసిన ఘటన, మరో విద్యార్థిని శ్రీ సాంధ్య కోర్టు కేసులతో హాస్టల్‌లో నివసించిన సంఘటనలు ఉదాహరణలని తెలిపారు. అలాగే పులివెందుల హాస్టల్‌లో లక్ష్మీదేవి రేషన్ బియ్యం ఆటోలో తరలిస్తున్నప్పుడు పట్టుబడినా ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, ఆమె అగ్రకులానికి చెందినందునే రక్షణ లభించిందని ఆరోపించారు. వంట బాగా చేయడంలేదనే ఫిర్యాదులు వచ్చినప్పటికీ వంటమనిషి తులసమ్మను



తొలగించకపోవడం, కానీ గేట్ అటెండర్ మరియు నైట్ వాచ్‌మెన్‌లను తొలగించడం వెనుక అసలు ఉద్దేశ్యమేమిటో అధికార యంత్రాంగం పరిశీలించాలని మాదిగ డిమాండ్ చేశారు. ఈ ఘటనలన్నింటిపై సమగ్ర విచారణ జరిపి, డీడీ సరస్వతి, మాజీ వార్డెన్ వెంకట లక్ష్మీదేవి, వంటమనిషి తులసమ్మపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాయి. ఎలాంటి చర్యలు తీసుకోని పక్షంలో తమ అధినేత కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, ఎస్సీ సంక్షేమ హాస్టల్ డీడీ సరస్వతిని సస్పెండ్ చేయాలనే డిమాండ్‌తో దళిత సంఘాల ప్రతినిధులు ఈరోజు కలెక్టర్‌ను కలిసినట్లు తెలిపారు.

## మృత్యుంజయేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



కడప రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని మృత్యుంజయ కుంట శివాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించ చేసి, స్వామివారిని దర్శించి, అర్చకుల నుండి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయం ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపం, ఆకాశ దీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో భోళా శంకరుడు భక్తుల కోర్కెలు నెరవేర్చడంతోపాటు శాంతి, శుభం, ఆధ్యాత్మిక బలం ప్రసాదిస్తారని అన్నారు. పరమేశ్వరుని కృప ప్రజలకు కలగాలని ఆకాంక్షించారు.

## ఎగ్జిబిషన్ బకాయిల విషయంలో కమిషనర్‌దే బాధ్యత - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఎగ్జిబిషన్ బకాయిల విషయంలో కమిషనర్ దే బాధ్యత అని హైకోర్టు తేల్చిందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక వినాయకనగర్ సమీపంలోని దీక్షా శిబిరంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2025 ఎగ్జిబిషన్ గుత్తేదారు 1 కోటి 91 లక్షల రూపాయలకు పాడి జీఎస్టీతో కలిపి 2కోట్ల 25 లక్షల రూపాయలు చెల్లించాల్సి వుండగా ఇప్పటికీ దాదాపు 80 లక్షల బకాయిలు వున్నారని వివరించారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా ఎగ్జిబిషన్ గుత్తేదారులు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన డబ్బు బకాయిలు పెడుతున్న నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మీదేవి గుత్తేదారు పాట మొత్తం చెల్లించిన తర్వాతే వర్క్ ఆర్డర్ ఇవ్వాలని, మొత్తం చెల్లించలేని తరుణంలో చెల్లించని మొత్తానికి బ్యాంక్ గ్యారంటీ కానీ అందించాలని కౌన్సిల్ ద్వారా నిబంధనలు ఏర్పాటు చేశారని, దీనికి పూర్తి బాధ్యత మున్సిపల్ కమిషనర్ దే అని కూడా ఆ సమావేశంలో తీర్మానించారని గుర్తు చేశారు. కాగా గత నెల రోజుల నుండి వైసీపీ వారి పోరాట ఫలితంగా నేటికి దాదాపు 80 లక్షల బకాయికి వచ్చిందని తెలిపారు. తాము ఈ విషయంలో తాము హైకోర్టు ను ఆశ్రయిస్తే హైకోర్టు వారు ఈ బకాయిల వసూలు పూర్తి బాధ్యత కమిషనర్ దే అని స్పష్టం చేశారని వివరించారు. కాగా తాము గతంలో డీఎస్పీ పూతి భావనను ఈ దీక్ష కోసం మద్దతు కోరితే ఆమె గత శనివారం వరకే ఇచ్చారని, ప్రస్తుతం ఆమె వ్యక్తిగత కారణాల వలన సెలవులో వున్నారని, ఇంచార్జ్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి తాను ఇంచార్జ్ గా వున్న కాలంలో ఎటువంటి అనుమతులు ఇవ్వనని తెలపడంతో తాము మున్సిపల్ కార్యాలయం వద్ద కాకుండా ప్రవేట్ స్థలంలో ఈ దీక్ష నిర్వహిస్తున్నామని వివరించారు. తదుపరి దీక్ష అనుమతి, అసాంఘిక కార్యక్రమాలపై ఎస్పీని



కలిసి విన్నవిస్తామని వివరించారు. అదే సమయంలో గుత్తేదారు కమిషనర్ నంద్యాల కొండారెడ్డి తో సమావేశమై జీఎస్టీ సొమ్ము తప్పా మిగిలింది చెల్లించి, ఆ మొత్తాన్ని వర్షం కారణంగా నష్టం వాటిల్లినట్లు హైకోర్టు లో ఫిల్ వేయనున్నారని సమాచారమన్నారు. కోర్టు జీఎస్టీ వారిని జోక్యం చేసుకోరాదని ఆర్డర్ ఇస్తే తాము మిన్నకుంటామని లేని పక్షంలో తమ దీక్ష ఆగదని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు జంగమయ్య, గోసా మనోహర్, గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో భక్తుల సందడి

రాజుపాళెం,మేజర్‌న్యూస్: కార్తీక మాసం పూజలతో ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది ఉదయం నుండి అభిషేకాలు పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు ప్రతి గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలను నిర్వహించారు సోమవారం రాజుపాళెం-వెంగళాయ పల్లె గ్రామాల మధ్య మడువంక శివాలయం మండల కేంద్రమైన రాజుపాళెంలోని జడ్పీ ఉన్నత పాఠశాల దగ్గర్లోని రామాలయం శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి మధ్యాహ్నం రాత్రి ఇక్కడికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారుబీ వెల్లాలలోని శ్రీ భీములింగేశ్వర స్వామి అర్కటవేముల గ్రామంలోని పురాతన



శివాలయం టంగుటూరు లోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామాల్లోని శివాలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## ప్రొద్దుటూరు శివాలయాలలో కార్తీక మూడో సోమవారం పూజలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కార్తీక మాస మూడవ సోమవారం మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రొద్దుటూరు శివాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగస్త్యేశ్వరాలయం, రామలింగేశ్వర స్వామి వారి ఆలయం, రాజీవ్ సర్కిల్ లోని పురాతన శివాలయం, బొల్లవరం శివాలయం, అమృతేశ్వరాలయం లో ఆలయ మూల విరాట్టు లైన శివ పార్వతులకు, సుబ్రమణ్య, విఘ్నేశ్వర స్వామి వారికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్వాలాతోరణం



కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా మహిళలు విశేషంగా కార్తీక దీపాలు సమర్పించారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మైదుకూరు నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ అధ్యక్షులుగా నియమితులైన భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డిని కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ అధ్యక్షులుగా నా మీద నమ్మకంతో నన్ను నియమించిన మా మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈయన వెంట యత్తపు సుబ్బారెడ్డి, పాలిమేర కృష్ణారెడ్డి, లెక్కల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు

# ఫిర్యాదులను పరిష్కరించండి




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్టపరంగా త్వరగా పరిష్కరించాలని జిల్లా పోలీస్ అధికారులకు ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి 179 ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్దీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించాలంటే డబ్బులు చెల్లించాల్సిందేనా..

### బిజెపి మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి




**చాపాడు మేజర్‌న్యూస్ :** మూడవ కార్తీక సోమవారం సందర్భంగా చాపాడు మండలంలోని అల్లాడుపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించు కొనుటకు చుట్టుపక్కల గ్రామాల నుండి అశేషంగా వచ్చిన భక్తులకు నిరాశ ఎదురైందని చాపాడు మండల బిజెపి అధ్యక్షులు లింగాలదిన్నె గోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూడవ సోమవారం సందర్భంగా స్వామివారిని దర్శించుకుందామని వచ్చిన భక్తులను ఆలయ అధికారులు ఉచిత దర్శనం కల్పించకపోవడం వలన భక్తులు స్వామివారిని దర్శించుకోలేక వెనక్కు వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత దర్శనం ఎత్తివేయడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతినడమే కాకుండా బీద,సాధ భక్తులు స్వామివారిని దర్శించుకోలేకపోతున్నారన్నారు. కావున ఆలయ అధికారులు వెంటనే స్వామి వారిని దర్శించుకునే విధంగా ఉచిత దర్శనం ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

**ఉచిత దర్శనం పైన ఆలయ చైర్మన్ వివరణ:**

అల్లాడుపల్లి వీరభద్రస్వామిదగ్గర ఉచిత క్యూలైన్ కల్పించకపోవడం నిజమేనని కానీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఉచితంగానే పంపించమని మూడవ సోమవారం గనుక దాదాపు 4నుండి 5వెలమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని అలాంటిది పది రూపాయల టికెట్ ద్వారా 1600 మంది దర్శించుకున్నారని మిగిలిన వారంతా ఉచితంగానే స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. తరువాత జరగబోయే రోజుల్లో కచ్చితంగా ఉచిత దర్శన ఏర్పాట్లు చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ పెరుగు వీర నారాయణ వివరణ ఇచ్చారు.౦

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం శంకవరం కట్టకింద పల్లె హరిజనవాడ పంచాయతీ నందు ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మన పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే సుధా సూచనల మేరకు మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు అంకన గురివిరెడ్డి చిత్త రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి ఐటీ వింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి శంఖవరంలో మోహన్ రెడ్డి భాస్కర్ రెడ్డి కట్టకింద పల్లెలో ప్రసన్న కుమార్ గురయ్య మరియు వై ఎస్ ఆర్ సి పి అభిమానులు కార్యకర్తలు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: అజ్జుగుట్టు రఘునాథరెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, పారదర్శక పాలనను అమలు చేస్తోంది. ఈ క్రమంలో, పులివెందులలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన అజ్జుగుట్టు రఘునాథరెడ్డి. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వం అందించే సహాయం పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటోంది. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. పేదలు, రైతులు, మహిళలు, యువత తదితర వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయి" అని పేర్కొన్నారు. పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి ప్రజలతో మమేకమై, గ్రామస్థాయి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూ, పులివెందులలో టిడిపిని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. బీటెక్ రవి నాయకత్వం లో పులివెందులలో టిడిపి కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజలతో నేరుగా మమేకమై పనిచేయడం వల్ల పార్టీపై విశ్వాసం మరింతగా పెరుగుతోంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన సహాయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,బిటెక్ రవి ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సి.పి బ్రౌన్ జయంతి వేడుకలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** తెలుగు భాషోద్ధరణకు విశేష కృషి చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సీపీ బ్రౌన్) జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ బి.రమణయ్య సి.పి బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించిన అనంతరం, ఆయన మాట్లాడుతూ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించిన సీపీ బ్రౌన్ , 1817లో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరి, 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా కూడా పనిచేశారు. బ్రౌన్ తెలుగు నేర్చుకోవడంలో ఉన్న ఇబ్బందులను తొలగించడానికి శాస్త్రీయ విధానాన్ని రూపొందించారు. వేమన, సుమతి శతకాల తో పాటు పల్నాటి యుద్ధం వంటి కావ్యాలనుబీ నన్నయ్య, తిక్కన, పోతన వంటి కవుల రచనలను ముద్రించి, తెలుగు సాహిత్యానికి పునరుజ్జీవం కల్పించారు. ఆయన కేవలం భాషా పరిశోధకుడిగానే కాక, తెలుగు, సంస్కృతం, హిందీతో సహా అనేక భారతీయ భాషలకు ఆంగ్ల అనువాదకుడిగా పేరు గాంచారు. ఆయన కృషి వల్ల అనేక వ్యాసాలు, పుస్తకాలు, ముఖ్యంగా నిఘంటువులు వెలువడ్డాయి. ఉద్యోగరీత్యా కడపకు తిరిగి వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకొని, సొంత డబ్బుతో పండితులను నియమించి, కడప, మచిలీపట్నంలో పాఠశాలలు పెట్టి ఉచితంగా విద్య, భోజన వసతి కల్పించారు. 1832-33లో సంభవించిన గుంటూరు కరువు సమయంలో ప్రజలకు బ్రౌన్ చేసిన సేవలు ఇప్పటికీ ప్రశంసనీయమని అదనపు ఎస్పీ కొనియాడారు. 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితులై తెలుగు భాష కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారని అదనపు ఎస్పీ బి.రమణయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఓ ఏ.ఓ వెంకటరమణ, ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 18 లక్షలుతో కొత్త బసవాపురం సిమెంటు రోడ్డు ప్రారంభం

### 30 సంవత్సరములు కల నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డిపల్లె పంచాయతీ కొత్త బస్వాపురానికి 18 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డును ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి , మరియు ఎంపీడీవో రామచంద్రారెడ్డి తెలుగు గంగ ప్రాజెక్టులో ముంపు గ్రామమైన బస్వాపురం గ్రామస్తులు గత 30 సంవత్సరములకు ముందు సోమిరెడ్డిపల్లె పంచాయతీలో ఒక ఊరు నిర్మించి ఆ గ్రామానికి కొత్త బసవాపురం అని నామకరణం చేసుకొని దాదాపు 100 కుటుంబాలు జీవనం సాగిస్తూ ఉన్నారు. అయితే గతంలో ఏ ప్రభుత్వము ఏ నాయకులు కూడా ఈ ఊరికి సిమెంటు రోడ్డు వేసిన పాపాన పోలేదు. ప్రస్తుత మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆ గ్రామానికి 18 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. దీనితో గ్రామస్తులంతా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ధన్యవాదాలు తెలుపుకున్నారు .ఈ కార్యక్రమంలో సహకా సహకార బ్యాంకు చైర్మన్ ఎల్లటూరు సాంబశివారెడ్డి, పూజా శివ యాదవ్, జనసేన పార్టీ వార్డు మెంబర్ ధర్మిశెట్టి రాజేష్, కోనేటి నాగరాజు, కొక్కురవి రాయల్ మొదలగువారు పాల్గొన్నారు.

## శ్రీ నాదనాగేశ్వర స్వామి దేవాదాయ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

### కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో అప్పనపల్లి గ్రామ నివాసి ఫిర్యాదు

**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ నాదనాగేశ్వర స్వామి దేవాలయానికి చెందిన భూమి ఆక్రమణలో ఉన్నట్లు అప్పనపల్లి పంచాయతీ రంగాపురం గ్రామ నివాసి అయిన కాలవీరబ్రహ్మం కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే మండలంలోని పత్తూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 862లోని 2.47 సెంట్ల వ్యవసాయ భూమి స్వామివారి దేవాదాయ ఆస్తిగా ఉంది. అయితే అప్పనపల్లి పంచాయతీ రంగాపురం గ్రామానికి చెందిన పట్టుపోగుల వెంకట చలపతి ఆయన కుమారుడు పట్టుపోగుల జితేంద్ర గత నలభై సంవత్సరాలుగా ఆ భూమిని ఆక్రమించి అనుభవిస్తున్నారని అప్పనపల్లి కు చెందిన కాల వీర బ్రహ్మం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానన్నారు.ఎండోమెంట్ శాఖ అధికారులు ఇప్పటివరకు ఈ అంశంపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ చట్టం ప్రకారం ఆలయ ఆస్తులను రక్షించడం, ఆదాయాన్ని పరిరక్షించడం అధికారుల ధర్మమని గుర్తు చేశారు.గత నలభై సంవత్సరాలకు సంబంధించిన కౌలు వసూలు చేయాలని, ప్రతి సంవత్సరానికి 20 భస్తాలు చొప్పున లెక్కపెట్టి మొత్తం 800 భస్తాల ధాన్యం లేదా దానికి సమానమైన నగదు వసూలు చేసి దేవాలయ ఖాతాలో జమ చేయాలని ఆయన కోరారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్ములమడుగు, పెద్దముడియం, మైలవరం, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# నేటి నుంచి కడపలో సువార్త పండుగలు

## ముఖ్య ప్రసంగీకులు డాక్టర్ జాన్ వెస్లీ, బ్లెస్సి వెస్లీ



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ నేటి నుంచి 13 వరకు అనగా (మంగళ, బుధవారం, గురువారం) లలో మూడు రోజుల పాటు కడప నగరంలోని సిఎస్ఐ గ్రౌండ్లో సువార్త పండుగలు నిర్వహిస్తున్నామని రాయలసీమ కన్వీనర్ జోయల్ గణేష్ తెలిపారు. రాయలసీమ మీటింగ్ కన్వీనర్ మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ ప్రసంగీకులు డాక్టర్ జాన్ వెస్లీ, ఆయన సతీమణి బ్లెస్సీ వెస్లీ హాజరు కానున్నారు.ఇందులో అద్భుత సందేశాలు, రక్షణ సాక్షాలు, స్తుతి ఆరాధన, ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయని నిర్వా హకులు తెలిపారు.ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు నుంచి ప్రారంభమవును. కావున ప్రతి ఒక్కరు కడప సువార్త పండుగల సభకు హాజరయ్యి దేవుని సత్యాన్ని తెలుసుకొని ఆశీర్వాదం పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కోఆర్డినేటర్ విజయ్ బాబు శ్యామ్, నూతన్,పృథ్వి, బబ్బులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికలకు టిడిపి మండలాధ్యక్షులను సిద్ధం చేయాలి

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



బద్వేల్ మేజర్న్యూస్ : బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని రానున్న పంచాయతీ మండల జడ్పిటిసి తదితర ఎన్నికలు సందర్భంగా నియోజకవర్గ పరిధిలో టిడిపిమండల పార్టీ అధ్యక్షులను సత్వరమే నియమించాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. స్థానిక బద్వేల్ టీడీపీ కార్యాలయము నందు సోమవారం బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలను సమావేశపరిచి న అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ పరిధిలో రానున్న సంస్థాగితఎన్నికలు సిద్ధం కావాలని కార్యకర్తలకు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్క స్థానాన్ని కూడా ప్రతిపక్ష పార్టీకి కైవసం చేసుకోకుండా టిడిపి నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో అన్ని స్థానాలలో టిడిపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల సంబంధించి న టిడిపి మండల అధ్యక్షులను సత్వరమే నియమించాలని బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రెడ్డికి ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు బద్వేల్లో జరిగే ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయండి



**అట్లూరు, మేజర్న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో 'వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం' పేరుతో నిరసన ర్యాలీలు చేపట్టాలని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి బద్వేల్ లో జరిగే ప్రజా ఉద్యమం ర్యాలీలో పాల్గొనాలని ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారని పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించారని మెడిసిన్ చదవాలనే పేద విద్యార్థుల కలను సాకారం చేసే దిశగా అడుగులు ముందుకేసారని రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఏడు కాలేజీలు నిర్మాణాలు పూర్తి చేశాడని కూటమి ప్రభుత్వం గెలిచాక రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం జరుగుతోందని ఇది పూర్తిగా పేద మధ్య తరగతి పిల్లలకు వైద్య విద్యను దూరం చేసే విధంగా ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు దీనికి నిరసనగా రేపు బద్వేల్ లో ఉదయం 9:30 గంటల ఎన్జీవో కాలనీ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ అధ్యక్షతన జరిగే ప్రజా ఉద్యమ ర్యాలీలో అట్లూరు మండలంలోని ప్రతి గ్రామం నుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మద్దతు తెలిపి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

# ప్రొద్దుటూరు అభివృద్ధి, సమస్యలు అటకెక్కించి అనవసర విమర్శలా

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాషా

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** ప్రొద్దుటూరు అభివృద్ధి, సమస్యలు అటకెక్కించి అనవసర విమర్శలు అవసరమా అని అధికార, ప్రతిపక్ష పార్టీ లను కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ ఎస్. ఇర్ఫాన్ భాషా ప్రశ్నించారు. సోమవారం స్థానిక ఆయన కార్యాలయంలో ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొద్ది రోజులుగా పరస్పర ఆరోపణలు ఎక్కువైపోయాయని, ఆ నలుగురు నాయకులు ప్రొద్దుటూరు అభివృద్ధికి అడ్డుగా మారారని విమర్శించారు. గత 40 సంవత్సరాలుగా ఇద్దరు నాయకులే ఎమ్మెల్యేలు అయ్యారని, అయినా పట్టణంలో మౌలిక సదుపాయాలు అందలేదని ఆయన విమర్శించారు. నాడు రాజశేఖర్ రెడ్డి హయాంలో కేటాయించిన నిధులు వెనక్కి వెళ్లిపోయాయని, జగన్ హయాంలో కూడా అభివృద్ధి ఆగిపోయిందని వివరించారు. పట్టణంలో అవినీతి, అసాంఘిక కార్యకలాపాలు పెరగడం ఆందోళన కలిగించే అంశమని ఆయన అన్నారు. టిడ్కో, జగన్ అన్న కాలనీలు పూర్తిగా విఫలమయ్యాయని, ఈరోజు ఆ ప్రాంతాల్లో పరిస్థితి ఏంటో ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. కూరగాయల మార్కెట్, నూతన మంచి నీటి పైప్ లైన్, పారిశు ధ్యం సంగతేంటి అని ప్రశించారు. జూదం ఒక మహమ్మారి లాంటిదని, దానిని అరికట్టే బాధ్యత పూర్తిగా పోలీసులదే అన్నారు. పోలీసులు ప్రజల కోసం పని చేయాలే తప్ప నాయకుల కోసం కాదని స్పష్టం చేశారు. జూదం నియంత్రణకు గేమింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, జూదం అరికట్టేందుకు పోలీసులకు వినతిపత్రం ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రొద్దుటూరులోనే ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయా, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో లేని పరిస్థితి ఇక్కడ ఎందుకు ఉందని, దీనిపై ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలి, అని ఆయన ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్వహించిన మున్సిపల్ ఎగ్జిబిషన్కు సంబంధించిన బకాయిలు ఇప్పటికీ మున్సిపాలిటీకి చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. ఆ బకాయిలు 50 లక్షల రూపాయలకు పైగా ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితిలో మున్సిపాలిటీ నిధులతో ఆ బకాయిలను తీర్చుకోవడం చాలా బాధాకరని ఆయన అన్నారు..దీనిపై ఇప్పటికే మున్సిపల్ శాఖ అధికారులకు పిర్యాదు చేశానని, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ అంశంపై దీక్ష చేయడం ఆశాజనకమని అభిప్రాయపడ్డారు. అయితే, ప్రజా సమస్యలపై మాట్లాడని నాయకులు ఇప్పుడు వ్యక్తిగత ఆరోపణలకే పరిమితమయ్యారని ఆయన విమర్శించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి టికెట్ ఇవ్వబోమని ప్రకటించగల ధైర్యం ఎవరైనా పార్టీ నాయకుడికి ఉందా అని సవాలు విసిరారు. ప్రజలకు కావలసింది అభివృద్ధి, రాజకీయ కక్షలు కాదని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరులోని కొత్తపల్లి పంచాయతీతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, పట్టణ అభివృద్ధికి అన్ని పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇద్దరు నాయకులు 40 ఏళ్లుగా ప్రొద్దుటూరును తమ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే



ఉపయోగించుకున్నారని, ప్రజల మౌలిక సదుపాయాలపై ఒక్క అడుగు ముందుకు వేయలేదని అన్నారు. ప్రొద్దుటూరులో రోడ్లు, డ్రైనేజ్, నీటి సమస్యలు, ఉద్యోగావకాశాలు వంటి అంశాలు అలాగే ఉన్నాయని విమర్శించారు. ప్రజలు అభివృద్ధి కోరుతున్న ఈ సమయంలో, ఇద్దరు నేతలు ఆరోపణలు ప్రత్యారోపణలతో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలతో మమేకమై పనిచేయాలి కానీ, వ్యక్తిగత లావాదేవీలపై రాజకీయాలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రొద్దుటూరు పట్టణంలో పెరుగుతున్న జూదం, మద్యం వ్యసనాలపై ప్రజల్లో ఆందోళన నెలకొన్నదని, ఈ అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని పోలీసులకు వినతిపత్రం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**చెన్నూరు మేజర్న్యూస్ :** చెన్నూరు మండలం శివాలపల్లి వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి (ఉరుకుంద వీరన్న స్వామి) ఆలయంలో మూడవ కార్తీక సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి చెన్నూరుకి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,చెన్నూరు మాజీ సర్పంచ్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,సతీమణి లక్ష్మీదేవి స్వామివారికి వెండితో తయారుచేసిన నేత్రాలు. కోరమీసాలు స్వామివారికి అందించారు. స్వామి వారికీ ప్రత్యేక పూలతో అలంకరణ చేసి పండ్లు,నైవేద్యం, అల్పాహార ప్రసాద సమర్పించారు.ఆలయ కమిటీ నిర్వాహకులు పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు.భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాగితాలతో వివిధ రకాల ఆకృతులు



**కలసపాడు మేజర్న్యూస్ :** బాలల దినోత్సవ సందర్భంగా స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కాగితాలతో మరియు విత్తనాలతో వివిధ రకాల ఆకృతులను తయారుచేసి విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని, పాఠశాల కరస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి, మరియు ప్రధానోపాధ్యాయురాలు, చి చిత్తా, ప్రభావతి అన్నారు. నవంబర్ 14న జరిగే చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో గెలుపొందిన వారికి, బాలల దినోత్సవం రోజున బహుమతులు అందించారు.

# రాష్ట్రంలో వైద్య విద్యకు చంద్ర గ్రహణం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

**కడప ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** రాష్ట్రంలోని వైద్య విద్యకు పూర్తిగా చంద్రగ్రహణం పట్టినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంగా జబ్బలు చరచుకునే ఈ ట్రబుల్ ఇంజిన్ ప్రభుత్వం విద్యను వ్యాపారపరం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రైవేటు, అన్ఎయిడెడ్,ప్రొఫెషనల్,వైద్య, దంత కళాశాలల్లో నీ యూజీ కోర్సులకు 10% ఫీజులను పెంచి వేశారన్నారు. అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ, పీజీ కోర్సులకు 15శాతం ఫీజులు పెంచారన్నారు. ఈ విధంగా 2025- 26 విద్యా సంవత్సరానికి మెడికల్ సీట్ల కుగాను ఈ పెంచిన ఫీజులు వర్తిస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

ఎంబిబిఎస్ బి. కేటగిరి మేనేజ్మెంట్ కోటా ఒక్కో సీటుకు రూ.13.20లక్షలు రూపాయలు ఫీజులు పెంచారన్నారు. అలాగే సీ.కేటగిరీ కింద ఎన్నారై కోట సీటును రూ. 39.60లక్షల రూపాయలకు పెంచారన్నారు. దంత వైద్య కళాశాలలో బి.కేటగిరి మేనేజ్మెంట్ కోటసీటుకు రూ.4.40లక్షల రూపాయలు ఫీజును అమాంతంగా పెంచారన్నారు. సి కేటగిరీ కింద ఎన్ఆర్ఐ కోటా సీటును రూ.13.20 లక్షలు పెంచారన్నారు. మెడికల్, క్లినికల్ డిగ్రీ కోర్సులలో ఏ కేటగిరి కన్వీనర్ కోటా సీటును 4.96లక్షల ఫీజుగా నిర్ణయించారన్నారు.

బికేటగిరీ కింద 9.93 లక్షల రూపాయలుగా మేనేజ్మెంట్ కోట సీటును ఫీజుగా చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే సి కేటగిరి లోని ఎన్నారై సీటుకు 57.5 లక్షల రూపాయల ఫీజుగా పెంచివేశారన్నారు. ప్రభుత్వం పారా క్లినిక్ డిగ్రీ, డిప్లమా కోర్సులు, క్లినికల్ డిగ్రీ కోర్సులు కోర్సుల సీట్లకు కూడా భారీగా ఫీజులను ప్రభుత్వం పెంచి వేసినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా ధనవంతులు మాత్రమే మెడికల్ విద్యను చదువుకునే స్థాయికి ఈ దుర్మార్గపు ప్రభుత్వం తీసుకువెళ్లినట్లు ధ్వజమెత్తారు. ఇప్పటికే రాష్ట్రంలోని10 ప్రభుత్వ వైద్య కళాశాలలను




ప్రైవేటుపరం చేసి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్నట్లు ఆరోపించారు. మెడికల్ కళాశాలలు ఇదివరకే ప్రైవేటుపరం కాగా ప్రైవేటు కాలేజీల్లోని సీట్లను కూడా మరింత గా ప్రైవేటుపరం చేసిందా అన్నట్లు భారీగా ఫీజులు పెంచి వేసిందన్నారు. ప్రైవేటు కాలేజీలే కాదు సీట్లను కూడా మరింత ప్రియం, ప్రైవేటుపరం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలోని ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విద్యను ప్రతిభాపరంగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వమే వ్యాపారం చేసిందన్నారు. డబ్బుల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు

# తెలుగు భాష ప్రేమికుడు సి.పి బ్రౌన్



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప వైయస్సార్ జిల్లాలో చార్లెస్ పిలిప్ బ్రౌన్ అసిస్టెంట్ కలెక్టర్‌గా సేవలందిస్తూ తెలుగు భాష మీద ఎంతో అభిమానంతో ఇష్టంతో తన సొంత ఖర్చులతో తెలుగు భాషకు సంబంధించిన ప్రాచీన తాళ పత్రాలకు పునర్జన్మ ఇచ్చారని మొల్ల సాహితి పీఠం అధ్యక్షులు గానుగ పెంట హనుమంతరావు అన్నారు. సోమవారం సిపి బ్రౌన్ 227 జయంతి సందర్భంగా బ్రౌన్ గ్రంథాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జానమద్ది పీఠం అధ్యక్షులు జునమద్ది విజయభాస్కర్, జియాన్ కళాశాల వ్యవస్థాపకులు రాజారత్నం ఐజక్ మాట్లాడుతూ తొలి సారిగా రాష్ట్ర ప్రభుత్వం బ్రౌన్ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సంధర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్కే రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరిముల్లా, సాహితీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జశ్వంతి మరణానికి కారణమైన శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఎఐఎస్ఏ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్



**బద్వేల్, మేజర్‌న్యూస్:** కడప లోని చింతకొమ్మ దీన్నె లో కె7 క్యాంపస్ లో వున్న చైతన్య స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జశ్వంతి ని చదువు పేరుతో ఒత్తిడి తీసుకు వచ్చి విద్యార్థులను వేదించడమే కారణమని వారన్నారు తల్లి తండ్రులకు ఎలాంటి ఇంటిమేషన్ లేకుండా రిమ్స్‌కి వైద్య పరీక్షలకు అని తీసుకువెళ్లడం జరిగింది. ఇదంతా అమ్మాయి చనిపోయిన తర్వాత తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం దుర్మార్గమని వారన్నారు. విద్యార్థిని మరణానికి చైతన్య విద్యాసంస్థలం యజమాన్యం కారణం. కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జస్వంతి మరణానికి కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో ఎఐఎస్ఏ ఆధ్వర్యంలో చైతన్య విద్యాసంస్థపై ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# అవకతవకలకు ఆస్కారమే లేదు

### అపార్థాలకు కారణం సాంకేతిక తప్పిదమే.
### వై.వి.యు. కులసచివులు ఆచార్య పుత్తా పద్మ వివరణ



**వై.వి.యు.పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయంలో వేతన చెల్లింపుల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని వచ్చిన వార్తలు నిజం కాదని యోగి వేమన విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన బోధనేతర సిబ్బంది జీతాల చెల్లింపు ప్రక్రియను రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ప్రారంభిస్తే అది మూడంచెల లో ప్రభుత్వ ట్రెజరీ కార్యాలయం ద్వారా రాష్ట్ర ఆర్థిక శాఖకు వెళుతుందన్నారు. అక్కడి నుండి రిజర్వ్ బ్యాంకుకు, దాని నుండి విశ్వవిద్యాలయ ఉద్యోగుల వ్యక్తిగత ఖాతాలలో వేతనం జమ అవుతుందని పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగే ఆస్కారం ఉండదని వివరించారు. బిల్లులను అప్లోడ్ చేసే క్రమంలో జరిగిన సాంకేతిక తప్పిదమే ఈ అపార్థాల కు కారణం అన్నారు. సాంకేతిక తప్పిదాన్ని గుర్తించిన వెంటనే సవరించి పంపడం జరిగిందని స్పష్టపరిచారు. ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందాయని తెలిపారు. ప్రాంతీయ వివక్ష చూపిస్తున్నారనడం అవాస్తవమన్నారు. పరీక్షల నియంత్రణాధికారిగా ఉన్న సమయంలో వచ్చిన ఆరోపణలపై అప్పటి అధికారులు కమిటీ వేసి విచారించి ఎలాంటి అవకతవకలు జరగలేదని నిర్ధారించారని వివరణ ఇచ్చారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆర్థిక నేరాలకు కేంద్రంగా మారింది అనడం ఆవేదన కలిగించిందన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ గారి పర్యవేక్షణలో విశ్వవిద్యాలయ ప్రతిష్ట ఇనుమడించే విధంగా కృషి చేస్తున్నామని దానికి అందరూ సహకరించాలని కోరారు.

# నేటి నుండి వార్డు సచివాలయాల్లో కౌశలం స్కిల్ టెస్ట్ ట్రయల్ రన్ ప్రారంభం

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయాల్లో కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కౌశలం స్కిల్ టెస్ట్ ట్రయల్ రన్ నేటినుండిప్రారంభం అవుతుందని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కౌశలం స్కిల్ బెస్ట్ యువత పాల్గొని తమ తమ నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. దీనికి అవసర మైన పరికరాల కిట్లు ఇప్పటికే అన్ని సచివాలయాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఏపీ కౌశలం పోర్టల్ లో రిజిస్టర్ చేసిన అభ్యర్థులు మాత్రమే అర్హులనిఇంకా రిజిస్టర్ చేసుకోని వారికి కూడా అవకాశం ఉందిఅన్నారు.వెంటనే మీ దగ్గరలో గల సచివాలయంకు వెళ్ళి రిజిస్టర్ చేసుకొని ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన సూచించారు..

# 12వ తేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ర్యాలీని విజయవంతం చేయండి

### మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 17 మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేస్తున్నందుకు కూటమి సర్కారుపై నిరసనగా 12వ తేదీ బుధవారం మైదుకూరు లోని అంకాలమ్మ గుడి దగ్గర నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. సోమవారం దువ్వూరులో శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శంకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో పాటు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొంటారు. కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సర్పంచులు,ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులలో ఉన్నవారు తప్పకుండా ర్యాలీలో పాల్గొనాలని శంకర్ రెడ్డి తెలిపారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందర రామరాజు



కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: సోమవారం కడప నగరంలోని కాగితాల పెంట ఫార్వర్డ్ పార్టీ కార్యాలయంలో ప్లీనరీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం సుభాష్ చంద్రబోస్ కలలుకన్న ఆశయాల కోసం నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం నరేంద్ర మోడీ సర్కార్ దేశంలో పాలనను నీరుగారుస్తున్నారని కేవలం కార్పొరేట్ శక్తులకు మాత్రమే పరిపాలన సాగిస్తూ ప్రజల సమస్యలను పక్కన పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తగిలి రాజేంద్రప్రసాద్ నాయకులు అఖిల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ నుండి ప్రశంసలు అందుకున్న టీచర్ రమణారెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం కరణం వారిపల్లి బడిని గ్రామస్తుల సహకారంతో అందంగా తీర్చిదిద్దిన సెకండరీ గ్రేడ్ టీచర్ గానుగపెంట రమణారెడ్డి స్ఫూర్తి నింపుతున్నారని విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్ చేశారు. సింగిల్ టీచర్‌గా అడుగుపెట్టే నాటికి నలుగురు విద్యార్థులున్న పాఠశాల నేడు 26 మందికి చేరడం అభినందనీయమన్నారు. పూర్వవిద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో బడిని అందమైన గుడిలా మార్చారన్నారు. ప్రతీ బడి ఇలాగే అందరి సహకారంతో కార్పొరేటుకి ధీటుగా తయారు కావాలని ఆకాంక్షిస్తున్నాన్నారు. దాతల సహకారంతో పాఠశాలకు స్మార్ట్ టీవీ, ప్రింటర్, కంప్యూటర్, సౌండ్ సిస్టమ్, లక్ష రూపాయలతో లైబ్రరీ పుస్తకాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సమకూర్చారు. బడిని బాగుచేసి, పిల్లలకు బంగారు భవిష్యత్తు చూపే సమగ్రవిద్యను అందిస్తున్న టీచర్ గానుగపెంట రమణారెడ్డి గారి కృషి ప్రశంసనీయమన్నారు.

# వైఎస్ఆర్సిపి "ప్రజా ఉద్యమం" పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

## 12వ తేది ర్యాలీని జయప్రదం చేయండి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న జరగనున్న భారీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రభుత్వమే చూసుకోవాలని, వాటిని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు మెరుగైన వైద్యం దూరమవుతుందని పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గవ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలిపినట్లు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, అందులో ఐదు కాలేజీలలో ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు తన బినామీలకు లాభాలను అందించేందుకు ఎకరానికి కేవలం రూ.100 చొప్పున టెండర్లు పిలిచి ఐదు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేశారని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు విమర్శించారు. ఇటువంటి చర్యలతో రాష్ట్రంలోని పేదలకు వైద్యం, విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలకు కార్పొరేట్ వైద్యం అందకుండా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మెడికల్ సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖ రాసిన చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో తీవ్ర ఆగ్రహం నెలకొన్నదని తెలిపారు. దీనిపై ప్రజల నుంచి కోటి సంతకాలను సేకరించి గవర్నర్‌కు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ అన్యాయ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఈ నెల 12న బద్వేలు నియోజకవర్గంలో వేలాదిమంది పాల్గొనే భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ




సలహాదారులు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సింగసాని గురు మోహన్, నియోజకవర్గ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, సీఎం భాష, హనుమంతు రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, సుందర్ రామిరెడ్డి, పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం, టేకురుపేట సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, కల్లూరు రమణారెడ్డి,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రామ సుబ్బారెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా మేధావుల విభాగాల ఎడ్యుకేట్ నెంబర్ గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, పోరుమామిళ్ల మండలం అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మనీ,ఎంపీటీసీ ఇషాక్, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, పార్టీ నాయకులు గంటా రమణారెడ్డి, డాక్టర్ మాబు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పుస్తకాలు అందజేత.**

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ పుస్తకాలను దాదాపు ఏడు పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని బద్వేల్ నియోజకవర్గంలోనే మొట్టమొదటిసారిగా పూర్తి చేసి ఎమ్మెల్సీ డి సి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి ఆ పుస్తకాలను అందజేశారు.

# కనురమణీయంగా కైలాసనాధుని కళ్యాణ వైభోగం..!



### ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఏపీఐఐసీ డైరెక్టర్ బుద్ధిబోయిన ప్రసాద్ రెడ్డి..

**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలో ని రూపరాంపేట వెలసియున్న శివ క్షేత్రంలోని మహా శివ లింగానికి కార్తీక మాసం పురస్కరించుకొని మూడవ సోమవారం సందర్భముగా స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పాటూరు శివరామిరెడ్డికమిటీ సభ్యుల పర్యవేక్షణలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. పార్వతి సమేతరూప రాంపేట శివానంద స్వామిశివాలయంలోనిస్వామి వారికి సూర్యోదయ పూర్వం ఆలయ పురోహితులు వేదమంత్రాలు నడుమ రుద్రాభిషేకం ప్రత్యేకముగా తెప్పించిన నవ నదుల గంగాజలాలతో పంచామృత అభిషేకాలను భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యుల సహకారముతో ఉభయ దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభిషేక కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచి స్వామి వారి సన్నిధిలో పాల్గొని అభిషేక పూజాది కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు వేద పండితులు పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఎన్సిసి విద్యార్థుల సహకారముతో క్యూలైన్ల యందు భక్తులకు తొక్కిసలాట జరగకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు. అనంతరం ఆలయప్రాంగణంలోవిశాలమైన చలవ పందిరిలో వేసి ప్రత్యేకముగా తెప్పించిన వివిధ రకాలపూల పందిరితో పాటుశివపార్వతుల దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితులు ఆలయ అర్చకులు పూల పందిరిలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను కళ్యాణం కొరకు ప్రత్యేకంగా అలంకరించిన పూలమంటపములోఏర్పాటు చేసి న అనంతరం కళ్యాణ ఉభయ దాతలు శివపార్వతులకు నూతన వస్త్రాలు పట్టు పీతాంబరాలు ముత్యాల తలంబ్రాలు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ గానుగపాటి రాజశేఖర్ బాబు శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ వైభోగవాన్ని నిర్వహించారు. అనంతరం వేద పండితులు శివ పార్వతి కల్యాణ విశిష్టత గురించి భక్తులకు వివరించారు అనంతరం భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగాయి అనంతరం వేద పండితులు భక్తులకు శివ పార్వతుల కళ్యాణా అనంతరం అమ్మవారికి వేద మంత్రాలు నడుమ మంగళ వాయిద్యాలతో మాంగళ్యధారణ వేద పండితులు గావించారు. శివపార్వతులకు ఉభయ దాతలు అందజేసిన ముత్యాల తలంబ్రాల ద్వారా స్వామివారి ఇరువురికి అర్చకులు పిటికట తలంబ్రాలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ ఇన్చార్జ రితీష్ రెడ్డి ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ మద్దిబోయిన ప్రసాద్ రెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అర్బన్ సీఐ లింగప్ప గోపవరం మండల రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి వారికి ఆలయ అధ్యక్షుడు పాటూరు శివరామిరెడ్డి కమిటీ సభ్యులు సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శివ పార్వతి కళ్యా ణంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణగా వించారు. స్వామి వారి కళ్యాణంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణం ఉత్సవాన్ని తిలకించారు.

**రూపరాంపేట శివాలయం నందు గిరి ప్రదర్శన..**

కార్తీక మాసము పురస్కరించుకొని పార్వతీ సమేత రూపురాంపేట శివానంద స్వామి వారి ఆలయ ప్రాంగణము చుట్టు బద్వేల్ పట్టణంలో మొట్టమొదటిసారిగా గిరి ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ నితీష్ రెడ్డి ఏపీ ఐసీసీ డైరెక్టర్ వడ్డీబోయిన ప్రసాద్ రెడ్డి ఆలయ అధ్యక్షుడు పాటూరి శివరామిరెడ్డి గిరి ప్రదర్శన కార్యక్రమాన్ని వేద పండితులు పూజా కార్యక్రమాల అనంతరం ప్రారంభించారు. గిరి ప్రదర్శన సందర్భంగా మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక మూగ వివిధ రకాల పూలతోఅలంకరించిన వాహనములో శివపార్వతుల విగ్రహాలను ప్రతిష్టించి మంగళ వాయిద్యాలు నడుమ బాణాసంచా కాలుస్తూ ప్రారంభించారు. ఈ కార్యక్రమం వెంబడి సాంస్కృతి కార్యక్రమాలు కులుకు భజన లతో గిరి ప్రదర్శన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ గిరి ప్రదర్శన సందర్భంగా శివనామస్మరణతో పటిస్తూ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతోపాల్గొన్నారు.



# ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులకు ఆకాశమే హద్దు కావాలి

### ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

**వై.వి.యూ.. పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** తుప్పు తో మెప్పు పొందేలా బొమ్మలు తయారు చేయండి. సమాజాన్ని చైతన్యం చేసే చిత్రాలు మీ కుంచెల నుంచి జాలు వారాలి. సృజనాత్మక ఆలోచనలకు కళాఖండాలు రూపొంది ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలి అని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఉద్బోధించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళా విభాగంలో వారం రోజుల "ఇంక్ "ఏ " పేరుతో ప్రింట్ మేకింగ్ వర్క్ షాప్‌ను ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజా శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ లో శ్రీ చరణిను దేశమంతా ఎలా గుర్తుంచుకున్నదో అలామీ రంగంలో మీరు తయారు కావాలని ఆకాంక్షించారు. చిత్ర కళాకారులు అంతర్ముకులుగా ఉంటారని ప్రస్తుత యుగంలో అలా ఉంటే రాణించలేవన్నారు. ప్రతి చిత్రకారుడు తన బ్రాండ్ ను బిల్డ్ చేసుకున్నప్పుడే పెయింటర్ గా ఆర్థిక వనరులతో పాటు ఖ్యాతిని ఆర్జించవచ్చున్నారు. వై వి యు ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ మంచి స్థాయిలో ఉందని భవిష్యత్తులో బయట ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ పెంచుతోందని ఇందుకు తార్కాణం ప్రతి ఏటా జాతీస్థాయిలో బహుమతులు అందుకోవడమేనన్నారు. విద్యార్థులు అధ్యాపకులు అంకిత భావంతో వారి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. వర్క్ షాప్ కన్వీనర్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే వర్క్ షాప్ లోని ముఖ్యంశాలను వివరించారు. జాతీయ విద్యా విధానం -2020ని అనుసరించి సిలబస్ రూపొందించామన్నారు. ఇక్కడ చదివిన పిల్లలందరూ 100శాతం ప్లేస్మెంటు లభిస్తున్నాయని తెలిపారు. దక్షిణ భారతదేశం నుంచి నైపుణ్యత గల చిత్రా కాలనీ తయారు చేయడమే తమ ప్రధాన లక్ష్మణ్ అని స్పష్టం చేశారు. అనంతరం వైస్ చాన్సిలర్ బోర్డుపై పెయింటింగ్ వేసి వర్క్ షాప్ ను ప్రారంభించారు. తెలంగాణ , తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎం. కృష్ణ రెడ్డి , ప్రముఖ ప్రింట్మేకింగ్ నిపుణులు కళా కారులు చలపాక అప్పలాచారి విద్యార్థులకు శిక్షణ నైపుణ్యాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ శాఖ అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, బి చిన్న రాయుడు, బి ఈరప్ప ,ఎం వాసవి ,ఎస్ చంటి, డా.కే రెడ్డి శేఖర్ రెడ్డి, వైయస్సార్ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొప్పదార్శనికుడు, ఆధునిక విద్యాసంస్కరణశీలి మన మౌలానా అబుల్ కలాం ఆజాద్

### (స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి 137 వ జయంతి సందర్భంగా)

వేంపల్లి, మేజర్‌న్యూస్: భారతదేశానికి స్వాతంత్రం రావడం ఒక ఎత్తు అయితే స్వాతంత్ర అనంతరం భారతదేశ నిర్మాణం మరొక ఎత్తు. స్వాతంత్ర్యం తేవడంలో కొంతమంది ప్రముఖ పాత్ర నిర్వహిస్తే, భారతదేశ నిర్మాణానికి మరికొంతమంది కృషి చేశారు. అయితే అటు స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, ఇటు స్వాతంత్ర్య భారతదేశ నిర్మాణంలోనూ కృషి చేసిన వ్యక్తులు చాలా తక్కువ. అలాంటి వారిలో అగ్రగణ్యుడు, స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ మొదటి వరుసలో ఉంటాడనేది చారిత్రాత్మక సత్యం .నేటి సౌదీ అరేబియాలోని మక్కా సమీప ప్రాంతంలో ఎజాజ్ గ్రామంలో మౌలానా మహమ్మద్ కైరుద్దీన్, షేక్ అలియా బింతే మహమ్మద్‌లకు నవంబర్ 11, 1888 సంవత్సరం జన్మించిన బాలుడు భారత స్వాతంత్ర్యము, భారతదేశ అభివృద్ధిలో ఇంతటి ప్రముఖ పాత్ర నిర్వహించడం గమనార్హం. తన పదకొండవ ఏటనే కలకత్తాకు వలస వచ్చి బాల్యంలోని అద్భుత నైపుణ్యంతో అరబిక్, బెంగాలీ, హిందుస్తానీ, పరిషియా, ఉర్దూ భాషల్లో ఎంతో ప్రావీణ్యం సంపాదించెను. బాల్యం నుంచి కూడా సాహిత్యం పట్ల శ్రద్ధ వహించి అనేక పత్రికలకు సంపాదకుడిగా, స్థాపకుడిగా వ్యవహరించి బ్రిటిష్ వారి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ప్రచారం చేసి బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అయ్యాడు. అనేక సార్లు జైలు పాలయ్యాడు. వకీల్ పత్రికకు సంపాదకీయంతో పాటు, ఆల్ హిలాల్ (Al-hilal), ఆల్బలాగ్(Al-Balag)పత్రికలు నిర్వహించాడు. గాంధీజీ ప్రభావం నాటి అనేక మంది యువకులపై ఉన్నట్లుగానే మౌలానా పైనా కూడా ఉంది. గాంధీజీ ఆశయాలకు ముఖ్యంగా అహింస, మత సామరస్యాలకు ఆకర్షితుడై స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించెను. భారతదేశ ఉద్యమాన్ని నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి తన 35 ఏటనే అనగా 1923 లోనే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ విధంగా 35 సంవత్సరంలోనే అధ్యక్షులుగా ఎన్నికైన వారిలో అత్యంత పిన్నవయసుడు కావడం గమనార్హం. మరొక్కసారి 1940 నుంచి 1945 వరకు కూడా భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఇతను పదవి బాధ్యతలు నిర్వహించారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ నాయకులలో అగ్రగన్యుడిగా ఎదిగాడు. మహమ్మద్ అలీ జిన్నా ప్రారంభించిన ముస్లిం లీగ్ సిద్ధాంతాలను పూర్తిగా వ్యతిరేకించి ముస్లిం లీగ్ పార్టీ ఏర్పాటు కావడం భారతదేశంలో బ్రిటిష్ వారి పాలనకు సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డాడు. విద్యారంగంలో దార్శనికత, 1951 దశకములోనే నేడు అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఐఐటిలు అనగా భారత దేశంలో ఇంజనీరింగ్, సాంకేతిక విద్యలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థలులను గురించి ఆలోచించి ప్రారంభించిన దార్శినికుడు మన మౌలానా. 11 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా అనగా 1947 నుంచి 1958 వరకు ఆయన ఆధునిక భారత దేశ విద్యా వ్యవస్థకు రూపురేఖలు ప్రారంభించాడు. నేడు విశ్వవిద్యాలయము, కళాశాల లను నిర్వహించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC)ఈయన కాలంలోనే ప్రారంభించడం గమనార్హం. వీటితోపాటు 14 సంవత్సరాల వరకు నిర్బంధ ఉచిత విద్యను పిల్లలకి అందించాలని కూడా ఆయన తన నివేదికలో సూచించాడు. ప్రాథమిక విద్య, వయోజన విద్య అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరవలేనిది. ఈయన సంబంధించిన స్వీయ చరిత్ర అనగా ఆత్మకథ (ఇండియా విన్స్ ఫ్రీడం) స్వాతంత్ర్య ఉద్యమానికే కాకుండా ఆయన స్వీయ అనుభవాలు తెలుసుకోవడానికి కూడా మనకు ప్రాథమికంగా దొరికే చారిత్రక ఆధారం. దేశంలో నేడు ప్రసిద్ధి చెందిన ఆలీఘర్ ముస్లిం విద్యాలయం ప్రాథమిక సభ్యుడిగా ఆయన ఆ ప్రతిష్ఠాకరమైన విద్యా వ్యవస్థకు చేసిన కృషి మరవలేనిది. ఇలాంటి మహానుభావుడు ఫిబ్రవరి 22 1958లో పరమపదించడం మన దురదృష్టం. బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా ఆజాద్ సేవలను గుర్తించిన భారతదేశ ప్రభుత్వం ఆయనకు 1992లో అతని మరణానంతరం భారతరత్న అవార్డును సత్కరించింది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం అతని జన్మదినాన్ని భారత జాతీయ విద్యా దినంగా స్మరించుకోవడం నిజంగా మౌలానాకు మనం ఇచ్చే ఘనమైన నివాళి...




**డా.బాలగొండ గంగాధర్**
చరిత్ర శాఖ అధ్యాపకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వేంపల్లె.